ఫుడ్‌సేఫ్టీ ఆవేర్‌నెస్ వాకథాన్

-జలవిహార్ వద్ద జెండా ఊపి వాక్‌ను ప్రారంభించిన మంత్రి -వాక్‌లో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు,యువత

బేగంపేట ఏప్రిల్ 6,ప్రభాతవార్త

నాసిరకం,కల్తీ పదార్థాలతో ఆహారం తయారు చేసి అమ్మే హోటల్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హెచ్చరించారు.రాష్ట్రంలో ఫుడ్‌సేఫ్టీ అమలు వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు.ఫుడ్‌సేఫ్టీ అవేర్‌నెస్ వాక్‌థాన్‌ను సోమవారం జలవిహార్ వద్ద జెండా ఊపి వాక్ ను మంత్రి ప్రారంభించారు.ఈ వాక్‌థాన్‌లో మంత్రితో పాటు ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ,హైదరాబాద్ నగర పోలీసు కమీషనర్ వి.సి.సజ్జనార్,ఫుడ్‌సేఫ్టీ కమీషనర్ సంగీత సత్యనారాయణ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి, సుమారు వెయ్యిమంది విద్యార్థులు,యువత పాల్గొన్నారు.ఈ వాక్‌థాన్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహా జలవిహార్ నుంచి హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌వరకు నడిచారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ప్రజల ఆహారపు అలవాట్లు ,జీవనశైలిలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు.ఈ నేపథ్యంలో ఫుడ్‌సేఫ్టీ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఫుడ్‌సేఫ్టీ శాఖ ,పోలీసు శాఖల సమన్వయంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం తనిఖీలు,ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు కొనసాగుతున్నాయన్నారు.గత రెండేళ్లలో 11 000లకు పైగా తనిఖీలు నిర్వహించి కల్తీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలియజేసారు.కొత్తగా 24మంది ఫుడ్ ఇన్స్‌పెక్టర్లను నియమించామన్నారు.5మొబైల్ ఫుడ్‌టెస్టింగ్ వాహనాలు అందుబాటులో ఉంచామన్నారు. నిజామాబాద్, హన్మకొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో రూ 15కోట్ల వ్యయంతో 3కొత్త రీజినల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆహారం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఫుడ్‌సేఫ్టీ అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు ఆహార ఉత్పత్తిదారులు వ్యాపారులు,వినియోగదారులం దరి సమిష్టి బాధ్యత అన్నారు.ఈట్ రైట్ స్టే హెల్తీ అనే సందేశాన్ని అందరం ఆచరిద్దామని కలసికట్టుగా ఆరోగ్య తెలంగాణాను నిర్మించుకుందామని మంత్రి తెలియజేసారు.

ఫుడ్‌సేఫ్టీ అవగాహనా వాక్‌థాన్‌లో పాల్గొన్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా.

ఎంఎంసీలో స్టాండింగ్ కమిటీ, జనరల్ బాడీ సమావేశం

-మౌలిక సదుపాయాలు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి : జయేష్ రంజన్

హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :

మల్కాజ్‌గిరి నగరపాలక సంస్థ (ఎంఎంసీ) ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి స్టాండింగ్ కమిటి, జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన 37 అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశం అనంతరం 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా నగరంలో పరిశుభ్రత, ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జయేష్ రంజన్ అధికారులకు సూచించారు. ఏఎల్ఓ ఆపరేషన్స్ కింద ఫాగింగ్ డ్రైవ్స్, చెరువుల్లో వాటర్ హైసింత్ తొలగింపు, ఆయిల్ బాల్స్ వినియోగం, స్ప్రేయింగ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి దోమల పెరుగుదలను నియంత్రించాలని నిర్ణయించారు. సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సుస్థిర పట్టణ అభివృద్ధి దిశగా ´లేక్ ఎకానమీ అభివృద్ధిపై కూడా చర్చ జరిగింది. చెరువులను ఆకర్షణీయ కేంద్రాలుగా అభివృద్ధి చేయడం, వాటి చుట్టూ థీమ్ పార్కుల ఏర్పాటుకు ప్రణాళికలను సమీక్షించారు. నగరంలో హరిత వాతావరణాన్ని పెంచేందుకు వివిధ వార్డుల్లో వృక్షారోపణ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు.

అధికారులకు సూచనలు చేస్తున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్,చిత్రంలో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తదితరులు

అలాగే స్వయం సహాయక సంఘాల పాత్రను బలోపేతం చేస్తూ, స్థానిక అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపులో వారి భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. సమావేశంలో చర్చించిన అన్ని అంశాలను నిర్దిష్ట గడువులో అమలు చేసి, నగరంలో పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు, పర్యావరణం మరియు ప్రజా సౌకర్యాల్లో స్పష్టమైన మెరుగుదలను తీసుకురావాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

ప్రజావాణిలో సమస్యలకు తక్షణ పరిష్కారం : ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

మల్కాజిగిరి మున్సిపల్ కార్పోరేషన్ (ఎంఎంసి) ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్వయంగా పాల్గొన్న ప్రజావాణిలో ప్రజలు వారి సమస్యలను నేరుగా ఉన్న తాధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు కూడా పాల్గొని ప్రజల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో మొత్తం 28 వినతిపత్రాలు అందగా, వాటిని సంబంధిత విభాగాలకు పంపించి తక్షణ పరిష్కారం కోసం కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని, వాటి పరిష్కారం వరకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని కమిషనర్ తెలిపారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్సిలు హేమంత్ పాటిల్, రాధిక గుప్తా, సంచిత్ గంగ్వార్, అదనపు కమిషనర్,(పారిశుధ్యం,ఫైనాన్స్) రఘుప్రసాద్, అదనపు కమిషనర్ పరిపాలన వేణుగోపాల్, చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, చీఫ్ ఇంజనీర్ అశోక్‌రెడ్డి, డైరెక్టర్ యుబిడి సునంద, చీఫ్ ఫైనాన్స్ అడ్వాయిజర్ వెంకటేశ్వరరావు, చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వెంకటేశ్వరరెడ్డి ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వేసవి వినోదం..డిజిటల్ వ్యసనం కాకూడదు

-తల్లిదండ్రులూ అప్రమత్తంగా ఉండాలి : సిపి సజ్జనార్

హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

వేసవి సెలవుల వేళ పిల్లల పట్ల తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్ల వినియోగం మితి మీరితే అది పిల్లల భవిష్యత్తుకు ముప్పుగా మారుతుందని ఆయన అన్నారు. ఒకప్పుడు వేసవి సెలవులంటే అమ్మమ్మ ఊరి జ్ఞాపకాలు, పచ్చని చెరువు గట్లు, మైదానాల్లో ఆటపాటల కోలాహలం ఉండేదని, నేడు బాల్యం కేవలం ఐదు అంగుళాల స్మార్ట్ ఫోన్ తెరకే పరిమితమైపోవడం ఆందోళనకరమని అన్నారు. తల్లిదండ్రులు తమ పనుల్లో నిమగ్నమై పిల్లలకు సమయాన్ని కేటాయించలేక పోవడం వల్లే వారు డిజిటల్ మాయాజాలంలో

చిక్కుకుంటున్నారని అన్నారు. దీనివల్ల పిల్లలు తీవ్రమైన ఒంటరితనానికి గురవుతున్నారని తెలిపారు. పిల్లలు సోషల్ మీడియాలో అపరిచితుల ఉచ్చులో పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రీల్స్ వంటి వ్యసనాలకు బానిసలై నిద్రాహారాలు మాని ఆరోగ్యాన్ని, ఉజ్వల భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని ఆయన చెప్పారు. చిన్నపాటి మందలింపులకే మనస్తాపం చెంది ఇల్లు వదిలి వెళ్లిపోతున్న సంఘటనలు ఇటీవల నగరంలో వెలుగులోకి వస్తున్నాయని, ఇవి ఆయా కుటుంబాల్లో తీరని మనోవేదనను మిగిలిస్తున్నాయని అన్నారు. ఈ వేసవి సెలవుల్లో పిల్లలకు ఖరీదైన గ్యాజెట్ల కంటే మీ సమయాన్ని కానుకగా ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలు ఇంటర్‌నెట్‌లో ఏం చూస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనే అంశాలపై నిరంతరం నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పరీక్షల ఫలితాలు వచ్చే సమయంలో వారికి కొండంత భరోసానిస్తూ, ప్రతి కదలికను గమనిస్తూ సరైన దిశానిర్దేశం చేయాలని కోరారు. తల్లిదండ్రుల అప్రమత్తతే బిడ్డల బంగారు భవిష్యత్తుకు శ్రీరామరక్ష అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఒకవైపు లోప్రెషర్ ..మరోవైపు మోటర్ల స్వాధీనం

హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (జలమండలి) గృహ కుళాయిలకు అక్రమంగా అమర్చిన మోటార్ పంపులపై ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. ఒకవైపు నగరవ్యాప్తంగా లోప్రెసర్ సమస్యతో..కనీసం తాగునీటి కోసం నల్లాలకు మోటర్లు బిగించుకుంటే వాటిని స్వాధీనం చేసుకుంటున్నారని పలువురు నిరసన వ్యక్తం చేస్తున్నారు. సరిపడ తాగునీరు సరఫరా చేస్తూ తాము డబ్బులు పెట్టి మోటర్లు కొనుగోలు చేసుకొని నల్లాలకు ఎందుకు అమర్చుకుంటామని జలమండలి అధికారులను నిలదీస్తున్నారు. బోడుప్పల్, కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద లోప్రెసర్ సమస్య తీవ్రంగా ఉందని జలమండలి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి సమస్యే నగరంలోని పలు కాలనీలు, బస్తీలలో నెలకొంది. రామంతాపూర్, ఈస్ట్ శ్రీనివాస పురం, శంకర్‌నగర్‌లలో లోప్రెసర్ సమస్య తీవ్రంగా ఉన్నా పట్టించుకోని అధికారులు..మోటార్లు బిగించుకుంటే మాత్రం బెదిరింపులకు గురిచేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు మాత్రం అందరికీ సమానంగా తాగునీటి సరఫరాను అందించడమే తమ లక్ష్యం అంటూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. మోటార్లు బిగించినవారిపై రూ.5వేల వరకు జరిమానాతో పాటు మోటార్లను కూడా స్వాధీనం చేసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ డ్రైవ్ వేసవి కాల మంతా కొనసాగుతుందని, నీటిని నివాసితులం దరికీ సమానంగా పంపిణీ చేయాలని హెచ్ ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బి ఎండి అశోక్‌రెడ్డి పేర్కొంటుండగా..శివారు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే నీటి సరఫరా మెరుగుపడే అవకాశాలు లేకపోలేదు.

వేసవి సెలవుల్లో కార్పొరేట్ కాలేజీల క్లాసులు.. పిడిఎస్‌యూ ధర్నా

హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : వేసవి సెలవుల్లో కార్పొరేట్ కాలేజీలు తరగతులు నిర్వహించడంపై పీడీఎస్‌యూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు అడ్మిషన్లు చేపట్టడంపై నాంపల్లిలోని ఇంటర్‌మీడియట్ బోర్డు కార్యాలయం ముందు విద్యార్థి సంఘం ధర్నా నిర్వహించింది. కార్పొరేట్ కాలేజీలు రిజల్ట్ రాకముందే అడ్మిషన్లు తీసుకుని, ఫీజు రాయితీ పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని పీడీఎస్‌యూ ఆరోపించింది. ఇలాంటి కాలేజీల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా అడ్మిషన్లు కొనసాగిస్తున్న కాలేజీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పీడీఎస్‌యూ ప్రభుత్వాన్ని కోరింది.ప్రభుత్వం జారీ చేసిన జీఓలను పక్కన పెట్టి ప్రైవేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని పీడీఎస్‌యూ ఆవేదన వ్యక్తం చేసింది. వేసవి సెలవుల్లో కూడా క్లాసులు నిర్వహిస్తున్నాయని పేర్కొంది. ప్రభుత్వ విద్యాసంస్థలు మూతపడుతూ ఉండటం విద్యా వైషమ్యాలకు నాంది అవుతోందని పీడీఎస్‌యూ తెలిపింది. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందడం లేదని పేర్కొంది. నీట్, ఐఐటీ, జేఈఈ వంటి పోటీ పరీక్షల కోసం ప్రత్యేక అకాడమిక్ ప్లాన్ చేయాలని డిమాండ్ చేసింది. కార్పొరేట్ కాలేజీలకు మాత్రమే అవకాశాలు పెరుగుతుండటంపై ప్రభుత్వ వైఖరిని పీడీఎస్‌యూ విమర్శించింది. జూనియర్ కాలేజీల్లో మౌలిక వసతులు కల్పించాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది.

హైదరాబాద్ వార్త

చెరువుకు వరద నీరు చేరేలా చర్యలు

-కాలువల అనుసంధానంపై క్షేత్రస్థాయిలో చర్చ -తమ్మిడికుంట, సున్నంచెరువుల హైడ్రా, సిఎంసి కమిషనర్ల పరిశీలన

చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, సిఎంసి కమిషనర్ జి.సృజన తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

వరద నీరు నేరుగా చెరువుల్లోకి చేరేందుకు హైడ్రా చర్యలు తీసుకుంటోంది. ఇన్‌లెట్లలోకి ఫీడర్ ఛానళ్ల ద్వారా వరద నీరు చేరేలా వాటిని అభివృద్ధి చేస్తోంది. ఈ క్రమంలో మాదాపూర్‌లోని సున్నం చెరువుతో పాటు తమ్మిడికుంట పరిసరాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్, సిఎంసి కమిషనర్ సృజన సోమవారం పరిశీలించారు. సున్నం చెరువు చెంతన ఉన్న బోరబండ బస్తీ, ఎన్‌ఆర్‌ఆర్ పురం నుంచి వచ్చే వరద నీరు నేరుగా ఇన్‌లెట్ల ద్వారా చెరువులోకి కలిసేలా తీసుకోవాల్సిన చర్యలను క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ఆఇన్‌లెట్లతో వరద కాలువల అనుసంధానం గురించి చర్చించారు. మురుగు నీరు డైవర్ట్ చేసిన పైపులద్వారా కిందకు వెళ్లేలా.. వర్షాలు పడినప్పుడు వరద నీరు నేరుగా చెరువులోకి చేరేలా చేయాల్సిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. అలాగే మాదాపూర్ బోరబండ మీదుగా హైటెన్షన్ వైర్ల కింద నుంచి వెళ్లే రోడ్డు విస్తరణ అంశాన్ని కూడా పరిశీలించారు. చెరువులు నిండినప్పుడు ఔట్‌లెట్ల ద్వారా విడుదల చేసిన నీరు వెళ్లేందుకు ఉద్దేశించిన కాలువల విస్తరణపైనా చర్చించారు.

తమ్మిడికుంట ఇన్‌లెట్లకు అనుసంధానంపై పరిశీలన భారీ వర్షం పడితే కొండాపూర్, ఐటీ హబ్ నుంచి వచ్చే వరదతో శిల్పారామం, మెటల్ చార్మినార్ పరిసరాలు జలమయం అవుతాయి. ఈ వరద నీరు నేరుగా తమ్మిడికుంటకు చేరేలా ఇన్‌లెట్లను ఏర్పాటు చేశారు. పైనుంచి వరద నేరుగా ఇన్‌లెట్ల ద్వారా చెరువులోకి చేరేలా కాలువల అనుసంధానం జరిగేలా చూడాలని ఇరువురు కమిషనర్లు అధికారులను ఆదేశించారు. మెటల్ చార్మినార్ రోడ్డులో వరద నేరుగా తమ్మిడికుంటలో కలిసేలా అటువైపు ఉన్న ఇన్‌లెట్లను వినియోగించుకోవాల్సి ఉందని అవసరమైతే ఎస్ఎన్ డీపీ ప్రాజెక్టు ద్వారా వరద కాలువలను అభివృద్ధి చేయాలని సూచించారు. చెరువు పునరుద్ధరణ పనులతో గత వర్షాకాలంలో వరద నేరుగా తమ్మిడికుంటకు చేరిందని..ఇప్పుడు కాలువల అనుసంధానంతో సమస్యకు పూర్తి స్థాయిలో చెక్ పెట్టవచ్చునని ఇరువురు కమిషనర్లు భావించారు. తమ్మిడికుంట, సున్నం చెరువుల ఆక్రమణలు తొలగింపుతో పాటు విస్తరణకు సంబంధించిన అంశాలను హైడ్రా కమిషనర్‌ను సిఎంసి కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

స్మశానవాటికలను సైతం మింగేశారు

హైడ్రా ప్రజావాణికి 53 ఫిర్యాదులు

ప్రజావాణిలో ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:

స్మశానవాటికలను కూడా కబ్జాదారులు వదలడంలేదు. తాత ముత్తాతలు నుంచి వినియోగించే స్మశాన వాటికను ఇంటి స్థలాలుగా మార్చేసి కబ్జాలు చేస్తున్నారని పలువురు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మల్కాజిగిరి పాత నేరేడ్‌మెట్ న్యూ విద్యానగర్ కాలనీ సర్వేనంబరు 153/1 లో గల 7 గుంటల స్థలం మండల రెవెన్యూ రికార్డుల ప్రకారం స్మశానవాటికగా నమోదైంది. దీనిని ఇంటి స్థలంగా పేర్కొంటూ కబ్జా చేస్తున్నారని.. వెంటనే కాపాడాలని హైడ్రా ప్రజావాణిలో నేరేడ్‌మెట్ ముదిరాజ్ సంఘం విజ్ఞప్తి చేసింది. కుత్బుల్లాపూర్ మండలం, గ్రామంలోని సర్వే నంబరు 148, 155 సర్వే నంబర్ల మధ్య ఉన్న ప్రభుత్వ భూమి మొగుల్ల చెరువు బఫర్‌లో ఉన్న 23 గంటల స్థలం కబ్జాలను ఆపాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండలంలోని గోవన్నపల్లిలో 6.18 ఎకరాల్లో వసుంధర ఎస్టేట్స్ పేరిట 1999లో లే ఔట్ వేయగా.. ఇందులోని 2.10 ఎకరాల భూమిని వ్యవసాయ భూమిగా మళ్లీ అమ్మేశారని.. పాత లే ఔట్ ప్రకారం అందులోని రహదారులు, పార్కులు కాపాడి.. ఆలే ఔట్‌కు జీవం పోయాలని పలువురు హైడ్రాను కోరారు. అత్తాపూర్ సమీపంలోని మొఘల్ కా నాలా ప్రాంతంలో కొందరు వ్యక్తులు మూసీ నదిలో ఆక్రమణలకు పాల్పడుతున్నారని.. రోజుకు సుమారు 50 ట్రక్కుల చెత్తను అక్కడ పోసి చదును చేస్తున్నారని అక్కడి స్థానికులు ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖకు చెందిన భూమిని నకిలీ క్లెయిమ్‌లు చేస్తున్నారని మరో ఫిర్యాదు వచ్చింది. కుకట్‌పల్లి బాలానగర్ మండల పరిధిలో ఉన్న సుమారు 59 ఎకరాలు 6 గుంటల విలువైన భూమి (దాదాపు ..6,000 కోట్లు)పై తప్పుడు పత్రాలతో హక్కులు క్లెమ్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలా హైడ్రా ప్రజావాణికి మొత్తం 53 ఫిర్యాదులలందగా.. వాటిని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

నిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన నిజాం వారసులు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

రోగులకు వండ్లు అందిస్తున్న నిజాం వారసులు, డాక్టర్ నగరి బీరప్ప తదితరులు.

నిమ్స్ ఆసుపత్రిని నిజాం నవాబ్ వారసుడైన నవాబ్ నజాఫ్ అలీ ఖాన్(మిర్ కరమ్ అలీ ఖాన్ మనువడు) సందర్శించారు. నిజాం నవాబ్ అయిన నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 140 వ జయంతి సందర్భంగా ఆయన ఇక్కడికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిమ్స్ డైరక్టర్ డాక్టర్ నగరి బీరప్ప, డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, వైద్యులు గంగాధర్, సదాశివుడు, అమరేశ్వర్, అసిసెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సల్మాన్ తదితరులు ఆయనను సత్కరించారు. మీర్ ఉస్మాన్ అలీఖాన్ మాట్లాడుతూ మానవతా విలువలకు ప్రతీకగా నిజాం నవాబు నిలిచారన్నారు. ఆరోగ్య రంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఉస్మానియా ఆసుపత్రి సందర్శన సమయంలో ఒక బాలుడి పరిస్థితి చూసి ప్రత్యేక వైద్య సంస్థ అవసరమని గుర్తించిన నిజాం నవాబ్ నిమ్స్ స్థాపనకు పునాది వేశారంటూ గుర్తుచేశారు. అలాగే నిజాం చారిటబుల్ ట్రస్టు ద్వారా నిమ్స్‌ను 99 ఏళ్లపాటు ఒక్క రూపాయి లీజుకు అందజేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా డయాలసిస్ వార్డును సందర్శించి అక్కడి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిజాం కుటుంబానికి చెందిన మిర్ కుతుబుద్దీన్ అలీఖాన్, మహమ్మద్ మాసియుద్దీన్ ఖాన్(ముని మనువడు), డాక్టర్ సల్మాన్, మీడియా సంబంధాల అధికారి సత్యగౌడ్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

అధికారులకు సిఎంసి కమిషనర్ సృజన ఆదేశం

అధికారులతో మాట్లాడుతున్న సిఎంసి కమిషనర్ జి.సృజన

హైదరాబాద్, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సిఎంసి కమిషనర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం సిఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, టౌన్‌ప్లానింగ్ తదితర శాఖలపై వచ్చిన 48దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను వెనువెంటనే పరిశీలించి పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ఫిర్యాదులన్నింటిని నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని, అత్యవసరమైన వాటికి మొదటిప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధశాఖ అధికారులు పాల్గొన్నారు.

దుండిగల్‌లో అక్రమ నిర్మాణాలు తొలగింపు

అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్న దృశ్యం

దుండిగల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

దుండిగల్ సర్కిల్ పరిధిలో గండిమైసమ్మ చౌరస్తా నుంచి మేడ్చల్ రోడ్డు వరకు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలపై సోమవారం అధికారులు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న సుమారు 80 అక్రమ నిర్మాణాలను తొలగించారు.పాదచారులకు ఇబ్బందులు కలిగించడం, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడం వంటి కారణాలతో ఈ అక్రమ నిర్మాణాలు తొలగించినట్లు అధికారులు తెలిపారు. ఈ చర్యలతో రోడ్డు విస్తీర్ణం పెరిగి, ట్రాఫిక్ సౌకర్యవంతంగా మారుతుందని అధికారులు పేర్కొన్నారు. ఫుట్‌పాత్‌లు, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఇలాంటి డ్రైవ్‌లు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ డ్రైవ్‌లో డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టగా, ఏసీపీ శ్రీనివాస్, టీపీఎస్ ముఖేష్ సింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అమీర్‌పేటలో స్క్రాప్ వ్యాపారి ఆత్మహత్య

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: స్క్రాప్ వ్యాపారి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సార్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాకకు చెందిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డి (42) మోసపోయాననే మనస్తాపంతో భార్యకు లొకేషన్ షేర్ చేసి, బేగంపేట రెనెక్సా టవర్స్ సమీపంలో నిర్మాణంలో ఉన్న భవనం వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. రూ.3.5 కోట్లకు వనస్థలిపురంలో ఇల్లు కొనుగోలు చేయగా, నకిలీ పత్రాలతో ఇల్లు అమ్మి మోసం చేశారని, వ్యాపారంలో రూ.6.8 కోట్లు రావాల్సి ఉందని, భార్య పేరిట సూసైడ్ నోట్ రాసి కారులో పెట్టాడని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మ ముద్రించాలి : రామకృష్ణ

కరెన్సీ పై అంబేద్కర్ బొమ్మ ముద్రించాలని ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థి జెఏసి చైర్మన్ వేముల రామకృష్ణ

హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మ ముద్రించాలి తెలంగాణ విద్యార్థి జెఏసి చైర్మన్ వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్బీఐ సృష్టికర్త, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మొదటి ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ పాలనలో భారతదేశ ఆర్థిక సంక్షోభాని కి గురైంది, దీని నుంచి బయటపడేందుకు ఇంపీరియల్ బ్యాంక్ 1921ను అది విఫల ప్రయత్నం గానే మిగిలిపోయిందన్నారు.ఆ సమయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్షీణిస్తున్న రూపాయి విలువను గురించి దీనివల్ల సామాన్యుడి జీవనం దుర్భరమవుతున్న సమయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. అంబేద్కర్ సూచనలను క్రోడీకరించి ఆర్బీఐ చట్టం 1934,1949లో బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం ద్వారా రిజర్వ్ బ్యాంకును జాతీయం చేశారన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ పతనం అవుతున్న సమయంలో గట్టెక్కించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గనుక కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మ ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, మహేందర్, బాలకృష్ణ, చరణ్, అంజి, రాజు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కెపిహెచ్‌బి టెంపుల్ బస్ స్టాప్‌లో మజ్జిగ పంపిణీ

మజ్జిగ పంపిణీ చేస్తున్న రంగ మోహన్

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్‌లో ఉన్న ఎస్.కె డి.కె. పైచలివేంద్రం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటేపల్లి రంగ మోహన్ సౌజన్యంతో సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రంగ మోహన్ మాట్లాడుతూ సమాజ సేవ ప్రజలకు దగ్గరయ్యే ఓ మార్గం మాత్రమే కాదని, ఎండ తీవ్రత దృష్ట్యా బాటసారులెందరికో ఉపశమనం కల్గించిన తృప్తి మిగులుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి, తుమ్మల మోహన్ కుమార్, వెంకట్, వీరబాబు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

భారత్‌ను విశ్వగురువుగా నిలిపేందుకు బిజెపి కృషి

- రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్ ముదిరాజ్

కిస్మత్‌పూర్ డివిజన్‌లో బిజెపి ఆవిర్భావ దినోత్సవంను జరుపుకుంటున్న ఆ పార్టీ నేతలు నీరుడు శేఖర్ ముదిరాజ్ తదితరులు.

నార్సింగి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : భారతదేశంను విశ్వగురువుగా నిలిపేందుకు భారతీయ జనతా పార్టీ అహరహము కృషి చేస్తుందని బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్‌పూర్ డివిజన్‌లో బిజెపి 47.వ, ఆవిర్భావ దినోత్సవంను నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశ అభ్యున్నతి కోసం, దేశ ప్రజల సంక్షేమం కోసం బిజెపి నిరంతరం కష్టపడుతుందన్నారు. దేశ క్షేమం కోసం యువతలో జాతీయతా భావాలను పెంచుతున్నామన్నారు. దేశభక్తి, అభివృద్ధి, పారదర్శక పరిపాలన అనే మూడు సిద్ధాంతాలను అనుసరిస్తూ బీజేపీ దేశంలోని కోట్లాది మంది మన్ననను పొందుతుందన్నారు. గత 47.ఏళ్ల కాలంలో బిజెపి అనేక ఉత్థాన, పాతానాలను చూసిం దని అన్నింటిని తట్టుకొని సగర్వంగా నిలిచిందని, దేశ ప్రజల హృదయాలలో కొలువై ఉందని శేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఇక నుంచి జరిగే ఏ ఎన్నికైనా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థులే విజయం సాధిస్తారని, ఇలా నాయకులంతా ప్రజలతో మమేకమై పని చేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ నాయక్, పవన్ సాయి, శ్రీనివాస్‌రెడ్డి, నరిసంగ్‌రావ్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, స్వామి, ప్రవీణ్‌గౌడ్, సాయిరెడ్డి, వెంకటేష్, నరిసంగ్‌రావ్, పవన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలకు తిప్పలు : ఎమ్మెల్యే కృష్ణారావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

అధికార ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆరోపించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ముందుకు వెళుతూ ఇబ్బందులపాలు చేస్తుందని ప్రధానంగా ప్రజలు దోమలు, మంచినీరు అస్తవ్యస్త రోడ్లతో ఇబ్బందులు పాలవుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యలకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు ఆ సమస్యను తెలియపరిచి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలకు ఏమైనా ఇబ్బంది ఉన్నయెడల తనను సంప్రదించాలని తెలిపారు. గత పది ఏళ్ల కాలంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని జరిగిన అభివృద్ధి పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పార్కులు ఓపెన్ జిమ్‌లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని పార్కుల్లో కనీసం మౌలిక సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని ప్రజల్లో తిరుగుతూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

అల్వాల్‌లో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా విష్కరణలో నేతలు

సుభాష్‌రోడ్డులో బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ తెలంగాణా రాష్ట్ర ఓటీసీ మోర్చా ఉపాధ్యక్షులు చీరె శ్రీకాంత్.

పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం సురేందర్

బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం కూకట్‌పల్లిలో సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

సంజీవరెడ్డి నగర్‌లో నిర్వహించిన బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న బిజెపి పార్టీ శ్రేణులు

తార్నాక క్రాస్ రోడ్స్ వద్ద బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు

ఘాన్సీ బజార్‌లో జరిగిన బిజెపి వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న డివిజన్ బిజెపి అధ్యక్షులు నితిన్ అగర్వాల్,బిజెపి నాయకులు

బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ చికోటి ప్రవీణ్

ముగిసిన ఖేలో ఇండియా సైక్లింగ్ పోటీలు

విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: సైక్లింగ్ పోటీలో 20 రాష్ట్రాలకు చెందిన మహిళ క్రీడాకారిణులు పాల్గొని హోరాహోరీగా పోటీపడ్డారు. క్రీడా రంగంలో మహిళలకు ప్రోత్సాహం అందించే దిశగా నిర్వహిస్తున్న అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ నేషనల్ సైక్లింగ్ లీగ్ పోటీలను నాగోల్ డివిజన్ బండ్లగూడలో సోమవారం విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ ప్రధానకార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి పోటీలు నిరంతరం నిర్వహించాలన్నారు. మహిళలు క్రీడల్లో ముందుకు రావడం వారిలోని ప్రతిభకు పదును పెట్టిన వారవుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులకు అండగా నిలిచి ప్రోత్సహిస్తుందన్నారు. ఈ సైక్లింగ్ పోటీల్లో 20 రాష్ట్రాల నుండి (సౌత్, ఈస్ట్, వెస్ట్, నార్త్) బాలికలు సబ్‌జూనియర్, జూనియర్, ఎలైట్ విభాగాల్లో 120 మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల అభినందించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు క్రీడాకారులకు ప్రోత్సాహ బహుమతులను అందజేసి వారిని మరింత ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, శంతన్, సెంట్రల్ వాటర్ బోర్డ్ రీజనల్ డైరెక్టర్ నల్లి జ్యోతికుమార్, వోబులేశ్ యాదయ్య, మేజర్ జనరల్ శ్రీనివాస్, నిర్వహకులు డాక్టర్ మార్క్స్‌వెల్ శ్రీకాంత్, పాష శ్రీకాంత్, వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు క్రీడా ప్రముఖులు, నాయకులు, క్రీడాకారిణులు కోచ్‌లు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వాణిజ్య సముదాయాల వేలం ఆపాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శిస్తున్న నాయకులు

దుండిగల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న వాణిజ్య సముదాయాలను వేలం వేయొద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం డిమాండ్ చేశారు. ఈ సముదాయాలను స్థానిక నివాసితులకే కేటాయించాలని కోరారు. సోమవారంసిపిఎం ఆధ్వర్యంలో దుండిగల్, డి. పోచంపల్లి ప్రాంతాల్లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో నివసిస్తున్న ప్రజలు అనేక మౌలిక సదుపాయాల సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ఇండ్ల నిర్వహణ కోసం వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేసిందని, వాటి ద్వారా వచ్చే ఆదాయం లిఫ్టులు, ఇతర సౌకర్యాల నిర్వహణకు ఉపయోగపడాలని తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఈ సముదాయాలను వేలం వేయాలని ప్రయత్నించడం తప్పు అని విమర్శించారు.వేలంపాటను తక్షణమే నిలిపివేయాలని, లేదంటే ప్రజలను సమీకరించి పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, చలో అసెంబ్లీ కార్యక్రమాలు నిర్వహించి, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు.అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో మంచినీటి సమస్య పరిష్కారం, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, జీరో కరెంట్ బిల్లు అమలు చేయాలని, స్మశానవాటిక ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అశోక్, రాజశేఖర్, శంకర్, లింగస్వామి, సంతోష్ తదితరులు, అలాగే స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరాపార్కులో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు : మంత్రి దామోదరం రాజనర్సింహ

ఇందిరాపార్కును సందర్శించిన వైద్య ఆరోగ్యశాఖామంత్రి దామోదరం రాజనర్సింహ

ముషీరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: ఇందిరాపార్కులో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాకా మంత్రి దామోదరం రాజనర్సింహ స్పష్టం చేశారు. సోమవారం నెక్లెస్‌రోడ్డులో ఒక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అక్కడ నుంచి లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని వినాయక దేవాలయంకు వచ్చి, అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇందిరాపార్కును మంత్రిగా కాకుండా ఒక సాధారణ వ్యక్తిగా సందర్శించిన రాజనర్సింహ, అక్కడ ఓపెన్ జిమ్‌లో వ్యాయామం చేశారు. ఈ సందర్భంగా ఇందిరాపార్కు వాకర్స్ పార్కులో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. పార్కులో మరుగుదొడ్లు, మంచినీరు, ఓపెన్ జిమ్ పరికరాల రిపేర్ వంటి సమస్యలు పరిష్కరించాలని వాకర్స్, మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి జోనల్ కమీషనర్ మంగతాయారుకు ఫోన్‌చేసి, పార్కులో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆసియాఖండంలోనే అతి పెద్ద పార్కులలో ఒక్కటైన ఇందిరాపార్కుకి ప్రతినిత్యం వేలాది మంది వాకర్స్, వాకింగ్ చేస్తూ ఉంటారని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యం మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ వాకింగ్‌తో పాటు వ్యాయామం చేయటం జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరాపార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ.సుధాకర్ యాదవ్, సభ్యులు నరేందర్, జయేందర్ బాబు, శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ చంద్రకుమార్ రచనలు చైతన్యప్రవాహాలు! : పద్మశ్రీ కొలకలూరి ఇనాక్



జస్టిస్ చంద్ర కుమార్ రచించిన గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి ఏప్రిల్ 6,ప్రభాతవార్త : హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ రచనలు ప్రజాచైతన్య ప్రవాహాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ పేర్కొన్నారు. సోమవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి కళారత్న డా. బిక్కి కృష్ణ అధ్యక్షతన జస్టిస్ బి. చంద్రకుమార్ రాసిన "అమ్మకావాలినాన్న కావాలి" నవలావిష్కరణ సభ జరిగింది.ఈ సభలో ఆచార్య కొలకలూరి ఇనాక్ ముఖ్య అతిథిగా పాల్గొని నవలను ఆవిష్కరించారు. భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పదనాన్ని, విడాకులవల్ల భార్యాభర్తలతో పాటు వారిపిల్లలు పడే మానసిక వేదనను రచయిత వేదనతో నవలగా శిల్పీకరించారని తెలిపారు. తెలుగు నవలా సాహిత్యంలో ఇదో గొప్ప నవలని ఇనాక్ కితాబిచ్చారు. న్యాయమూర్తిగా సంచలనాత్మక తీర్పులిచ్చిన జస్టిస్ బి. చంద్రకుమార్.. వృత్తి అనుభవ నేపథ్యంలో సజీవపాత్రలను సృష్టించి నవలను ఒక స్ఫూర్తివంతమైన కళాఖండంగా తీర్చి దిద్దారని వక్తలు కొనియాడారు. ఈ సభలో అతిథులుగా ప్రముఖ రచయితలు కె. వి. కృష్ణకుమారి, డా. పి. విజయలక్ష్మి పండిట్, డా. జెల్ది విద్యాధర్, డా. కోగంటి ఉషారాణి, డా. రాధాకుసుమ తదితరులు పాల్గొన్నారు. రచయిత జసిస్ బి. చంద్రకుమార్ మాట్లాడుతూ.. ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ ధ్వంసమై.. అవగాహనా రాహిత్యంతో సమాజంలో విడాకుల కేసులు పెరుగుతున్నాయని.. కుటుంబవ్యవస్థను ఎలా కాపాడుకోవాలో "అమ్మకావాలానాన్న కావాలా"నవలలో చిత్రించ డం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డా. రాధా కుసుమ నిర్వహణలో జరిగిన కవిసమ్మేళనంలో నలభైమంది కవులు పాల్గొని తమ కవితలు వినిపించారు.

ఐదు దశాబ్దాల ఎర్రజెండా ప్రస్థానం లోకం పద్మ భాస్కరరావు



లోకం పద్మ , భాస్కరరావు దంపతులను సత్కరిస్తున్న ప్రముఖులు

చిక్కడపల్లి ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) : ఆదర్శవంతమైన దాంపత్యం.. దానికి తోడు ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ, సామాజిక ప్రస్థానం.. అభ్యుదయ భావజాల వ్యాప్తి కోసం అంకితమైన జీవితం.. ఇదీ లోకం పద్మ భాస్కరరావు దంపతుల ప్రత్యేకత అని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎర్రజెండా నీడలో యాభై ఏళ్ళు శీర్షికన నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభ ఆరాధన కల్చరల్ అసోసియేషన్ , విశాలాంధ్ర, నవచేతన ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు సోమశిల తిరుపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కందిమళ్ల ప్రతాపరెడ్డి , లోకం కృష్ణయ్య ,మాట్లాడుతూ కేవలం కుటుంబం కోసమే కాకుండా సమాజం కోసం బతికేవారే నిజమైన కమ్యూనిస్టులని, దానికి పద్మభాస్కరరావు దంపతులు నిదర్శనమని పేర్కొన్నారు.అనంతరం నిర్వాహకులు లోకం పద్మ భాస్కరరావు దంపతులను శాలువాలతో కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి. రాజేశ్వరరావు, గోలి సీతారామయ్య, ఎస్. రాజా, పి. నారాయణ రెడ్డి, కనపర్తి బెన్ హర్, పల్లె నరసింహ, ఎస్. రామారావు, దేవరకొండ శ్రీను తదితర ప్రముఖులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను శివశంకర్ పర్యవేక్షించగా, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, పుస్తక ప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

దళిత సమాజ సాధికారతకు కృషి చేసిన దార్శనికుడు జగ్జీవన్‌రాం

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 6, ప్రభాతవార్తః

దళిత సమాజ సాధికారతకు, అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్‌రాం అని అంబేద్కర్ వర్సిటీ ఉపకుపలతి ఆచార్య ఘంటా చక్రపాణి అన్నారు. వర్సిటీ ప్రాంగణంలో సోమవారం 'ఆధునిక భారత దేశ అభివృద్ధిలో జగ్జీవన్‌రాం పాత్ర' అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం, సమాన గౌరవం దక్కేలా తన జీవితాన్ని పోరాటాలకే అంకితం చేసిన నాయకుడని అన్నారు. దేశ అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు నాందిగా నిలిచాయన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య చింతకింది ఖాసీం మాట్లాడుతూ జగ్జీవన్‌రాం అనేక అవమానాలను ఎదుర్కొంటూ వాటిపై పోరాటాలు చేస్తూ ప్రజలను సంఘటితం చేసిన మహోన్నత వ్యక్తని అన్నారు. ఆయన ఆధునిక భారత రాజకీయాల స్వర్ణయుగానికి చెందినవారని, జాతీయ నాయకుడిగా, గొప్ప పార్లమెంటేరియన్‌గా, కేంద్ర మంత్రిగా అర్ధ శతాబ్దం పాటు ఆయన దేశ రాజకీయాల్లో కొనసాగారన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి, ఎస్సీ ఎస్టీ సెల్ లైసన్ ఆఫీసర్ డాక్టర్ బానోతు ధర్మ, ఆచార్య సుధారాణి, ఆచార్య ఆనంద్‌పవార్, ఆచార్య రబీంద్రనాథ్ సోలమన్, ఆచార్య పల్లవి, ఆచార్య వడ్డాణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామచందర్ రావును కలిసిన బిజెపి నాయకులు



రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచందర్ రావును సత్కరిస్తున్న బిజెపి నాయకులు

చార్మినార్,ఏప్రిల్ 6 ప్రభాతవార్త :

బిజెపి 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచందర్ రావును సోమవారం పాతబస్తీకి చెందిన మాజీ బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీతో పాటు పలువురు కలిసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చ అధ్యక్షుడు జగన్ మోహన్ సింగ్, నాయకులు డాక్టర్ వసీముద్దీన్,వి.మురళీధర్ గౌడ్,షాబాజ్ పటేల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఆందోళన - చర్యలు కోరిన ఆకుల సతీష్

నిజాంపేట్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆకుల సతీష్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు.నిజాంపేట్ పరిధిలోని సర్వే నెం. 233/22, 24, 25, 26, 27లో సుమారు 14 ఎకరాల లావణ్య పట్టా భూమిని 1964-65లో రైతులకు కేటాయించగా, తరువాత ఎన్‌వోసీ లేకుండా 2008లో వెంచర్‌గా మార్చి ప్లాట్లుగా విక్రయించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై 2010లో కలెక్టర్ భూమి మార్పులను రద్దు చేసినప్పటికీ, ప్రస్తుతం కొందరు వ్యక్తులు మళ్లీ ఆక్రమణకు పాల్పడుతూ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు.ఇక ప్రగతి నగర్‌లోని సర్వే నెం. 186లో ప్రభుత్వ భూమిని వేరే సర్వే నెంబర్‌గా చూపించి అక్రమ రిజిస్ట్రేషన్లు చేసినట్లు, నిర్మాణ అనుమతులు కూడా పొందినట్లు పేర్కొన్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు.ఈ నేపథ్యంలో ఆక్రమణలను వెంటనే అడ్డుకోవాలని, హైకోర్టులో అప్పీల్ వేయాలని, భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ప్రజాప్రయోజనాలకు వినియోగించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

ఆసుపత్రి నిర్మాణానికి స్థలాన్ని కేటాయించండి



ఎమ్మార్వో అనితారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి.

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 6, ప్రభాతవార్తః

జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌లో రూ. 1.43కోట్ల వ్యయంతో నూతన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని జీహెచ్ఎంసీకి కేటాయించాలని షేక్‌పేట తహసిల్దార్ అనితారెడ్డిని ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంఛార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి వినతిపత్రం అందించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మార్వో స్పందిస్తూ భూసర్వే, పంచనామా, స్కెచ్ రిపోర్ట్ సిద్ధం చేసి జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులకు నివేదికను అందించామన్నారు. అవసరమైన అన్ని ప్రక్రియలను త్వరితగతిన తమవైపు నుంచి పూర్తి చేస్తామని హామినిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు శంకర్, శౌరిరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సహాయం..



సహాయం అందజేస్తున్న దృశ్యం

నిజాంపేట్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం దాత రిటైర్డ్ ఏడిఈ, విద్యుత్ శాఖ, కొల్లి జీవన్ బాబు వారి సహకారంతో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న దూసి హర్షితకు రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. విద్యుత్ శాఖలో ఏడిఈగా పనిచేసి గత నెల మార్చిలో పదవీ విరమణ పొందిన కొల్లి జీవన్ బాబు, తన కుటుంబ సభ్యులు జయసునందతో కలిసి సోమవారం హర్షితకు రూ. 10,000 చెక్కును అందజేశారు. దూసి శ్రీనివాస్ అపార్ట్మెంట్‌లో వాచ్మెన్‌గా పనిచేస్తూ తన కుమార్తె హర్షిత విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటు న్న నేపథ్యంలో, ట్రస్ట్ గతంలో కూడా రూ. 10,000 ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా అదే విధంగా సహాయం అందించడం జరిగిందని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మూడే లక్ష్మీదేవి పాల్గొన్నారు.

దొంగతనం కేసులో పాత నేరస్తుడి అరెస్ట్

ఎల్.బి.నగర్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త: ఇంట్లో చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్న ఓ నేరస్తుల్ని పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి నాగోల్ డివిజన్ సాయినగర్ లలితనగర్‌కు చెందిన కొమ్మెర నవీన్ (20)అనే యువకుడు నాగోల్‌లోని ఎకోపాలిట్ అపార్ట్‌మెంట్ నాల్గవ బ్లాక్, ఐదవ అంతస్తులో నివసిస్తున్న రమాకాంత్ కౌశిక్ ఇంట్లోని కిటికీ గ్రిల్ తొలగించి ఇంట్లోకి చొరబడ్డాడు. కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో మరో బెడ్‌రూమ్‌లోని కబోర్డ్‌లో ఉన్న రమాకాంత్ కౌశిక్ తల్లికి చెందిన సుమారు పదిన్నర తులాల బంగారు నగలు, ఒక నెక్లెస్, రెండు లాంగ్ చైన్లు, ఒక బ్లాక్ బీడ్స్ చైన్, గాజులు, ఉంగరాలతో పాటు హెచ్ ల్యాప్‌టాప్‌ను దింగిలించాడు. అలాగే ఒక యాక్టీవా బైక్‌ను కూడా అపహరించాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను వివిధ కోణాల్లో పరిశీలించి నిందితుడిని గుర్తించారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు.దింగిలించిన నగలు, ల్యాప్‌టాప్, యాక్టీవా బైక్‌ను స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడిపై నాగోల్, హయత్‌నగర్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లలో గతంలో కూడా కేసులు ఉన్నాయని, ఇటీవలే జైలు నుంచి విడుదలై మళ్లీ దింగతనానికి పాల్పడినట్లు సీఐ తెలిపారు.కేసును చాకచక్యంగా ఛేదించిన డీఐ రుద్వీర్, డీఎస్ఐ నరసింహ, కానిస్టేబుళ్లు సుభాష్, సాయిష్, క్రైమ్ రైటర్ మౌనికలను సీఐ అభినందించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

జూబ్లీహిల్స్ ఏప్రిల్ 6, ప్రభాతవార్తః

బంజారాహిల్స్‌లో గుర్తుతెలియని ఒక వ్యక్తి మృతిచెందాడు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ ఠాణా పరిధిలోని ఇందిరానగర్ అమృతబార్ పక్కన ఒక గుర్తు తెలియని వ్యక్తి అచేతనంగా పడి ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు 108 సిబ్బంది ద్వారా అతన్ని పరిశీలించగా అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. ఎవరైనా ఇతన్ని గుర్తిస్తే తమను 8712660454 నంబరులో సంప్రదించాలని కోరారు.

ఫ్రిజ్‌లో 80 బిర్యానీ ప్యాకెట్లను సీజ్ చేసిన పోలీసులు

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 6, ప్రభాతవార్తః

ఆదివారమని బిర్యానీ తిందామని జొమాటోలో ఆర్డర్ పెట్టాడు. బిర్యానీ నోట్లో పెట్టే సమయంలో దుర్వాసన వచ్చింది. అంతే.. ఆర్డర్ చేసిన వ్యక్తి ఏకంగా బిర్యానీ విక్రయించే ప్రాంతానికి వెళ్లాడు. బంజారాహిల్స్ పోలీసులతో కలిసి బిర్యాని పంపే ప్రాంతానికి వెళ్లారు. అక్కడ సీనన చూసిన కస్టమర్‌తో పాటు పోలీసులు ఒక్కసారిగా కంగుతిన్నారు. ఫ్రిజ్‌లో పెట్టిన బిర్యానీ ప్యాకెట్లతోపాటు మరో ఫ్రిజ్‌లో ఎలుకలు తిరగడాన్ని గుర్తించారు. దీంతో ఆయా ప్రాంతాన్ని పోలీసులు సీజ్ చేశారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ సుహాసన్ కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 2లో నివసించే కొండారెడ్డి ఆదివారం జొమాటోలో లక్కీ బిర్యానీ అండ్ షవర్మ ద్వారా బిర్యానీ ఆర్డర్ చేశారు. బిర్యానీ వాసన రావడంతో డెలివరీ బాయ్‌కు ఫోన్ చేసి బంజారాహిల్స్ రోడ్ నంబరు 2 నుంచి బిర్యానీ తీసుకొచ్చినట్లు గుర్తించి నేరుగా అక్కడికి వెళ్లాడు. బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం అందించాడు. కాగా బిర్యానీ జీడిమెట్లతో తయారుచేసి బంజారాహిల్స్ రోడ్ నంబరు 2లో తీసుకొన్న ఒక గదిలోని ఫ్రిజ్‌లో పెట్టి విక్రయిస్తున్నట్లు వారు గుర్తించారు. మొత్తం 80 బిర్యానీ ప్యాకెట్లను పోలీసులు గుర్తించారు. అలాగే పక్కనే ఉన్న మరో ఫ్రిజ్‌లో ఎలుకలు తిరుగుతుండటాన్ని పోలీసులు గుర్తించారు. ఇవన్నీ గమనించిన వారు ఒక్కసారిగా కంగుతిన్నారు. ఎవరైనా బిర్యానీ ఆర్డర్ చేస్తే ఓవెన్‌లో పెట్టి వేడి చేసి పంపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు యజమాని ఇర్ఫాన్‌పై కేసు నమోదు చేశారు. ఫుడ్ అడల్ట్రేషన్ బృందానికి ఈ కేసును బదిలీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే బిర్యానీ ఉన్న ప్రాంతాన్ని సీజ్ చేశామని, బిర్యానీ శ్యాంపిల్స్‌ను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపనున్నట్లు వివరించారు.

శబ్దం తగ్గించాలని జన్మదిన వేడుకపై రౌడీషీటర్ దాడి

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 6, ప్రభాతవార్తః ఒక జన్మదిన వేడుకలో శబ్దం తగ్గించాలని రౌడీషీటర్ దాడికి పాల్పడిన సంఘటన బంజారాహిల్స్ ఠాణాలో చోటుచేసుకోంది. విషయం తెలుసుకొని రంగంలోకి దిగిన బంజారాహిల్స్ పోలీసులు రౌడీషీటర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్‌లోని భోళానగంలో నివసించే సలీంఖాన్ ఇంట్లో అతని కుమార్తె జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నాడు. సమీపంలో నివసించే బంజారాహిల్స్ రౌడీషీటర్ ఆఫ్రిది అహ్మద్ అలియాస్ అజార్(35) నేరుగా వేడుకలు జరుగుతున్న ఇంటికి ఒక పెద్ద రాయిని తీసుకొని వెళ్లాడు. అక్కడున్న సలీంఖాన్ కుటుంబ సభ్యుల పట్ల అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా వారిపై దాడి చేసి రాయి ఎత్తేసే ప్రయత్నం చేశాడు. దీంతో వేడుకలకు హాజరైన వారు ఎదురుతిరగడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. 100 ద్వారా సమాచారం అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు రౌడీషీటర్ ఆఫ్రిదిని అరెస్ట్ చేశారు. పోలీసులు రౌడీషీటర్‌కు తమదైన శైలిలో విచారించారు. నిందితుడిని న్యాయమూర్తి ముందు హాజరుపర్చగా 14 రోజులపాటు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

టిపిటి ఛార్జీల వసూళ్లపై బోర్డు పాలక మండలి సమావేశం

కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్, బోర్డు మెంబర్ బానుక నర్మధ, అధ్యక్షులు రాజీవ్, సిఈఓ అరవింద్ కుమార్

కంటోన్మెంట్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: టీపిటీ ఛార్జీలపై కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలపై కూడా ఎజెండాలో పొందుపరిస్తే భాగుంటుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో బ్రిగేడియర్ రాజీవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్, సిఈఓ అరవింద్ కుమార్‌ల సమక్షంలో జరిగిన టీపిటీ బకాయిల అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కంటోన్మెంట్ బోర్డుకు 100 కోట్లు టీపిటీ బకాయిలు ఉన్నాయని, అవి తక్షణమే వచ్చే విధంగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. టీపిటీ బకాయిలు బోర్డు నిధికి నేరుగా వచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని బోర్డు మెంబర్ నర్మధ సూచించారు. అదే విధంగా కంటోన్మెంట్ అభివృద్ధి, పారదర్శక పాలన అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం వసూల్ చేస్తున్న రిజిస్ట్రేషన్ ఛార్జీల కంటే బోర్డు 3.5 శాతం ఎక్కువ వసూల్ చేయడం సరైంది కాదని ఎమ్మెల్యే సూచించారు. కేంద్రం నుంచి రావాల్సిన 1200 కోట్లు సర్వీస్ ఛార్జీలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.

జీడిమెట్లలో దోమల బెడద పెరుగుతోంది

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

జీడిమెట్ల సర్కిల్ పరిధిలో దోమల సమస్య రోజురోజుకు తీవ్రమవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుచిత్ర పరిసర ప్రాంతాల్లోని వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, వెన్నలగడ్డ, బౌధానగర్, దుర్గా ఎస్టేట్, జీడిమెట్ల గ్రామం, గోదావరి హోమ్స్ తదితర కాలనీలలో గత కొన్ని నెలలుగా ఫాగింగ్ నిర్వహించకపోవడంతో దోమల సంఖ్య అధికమైందని తెలిపారు. దీంతో ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోందని సమాచారం. ఈ సమస్యపై స్పందించిన జీడిమెట్ల 132 (287) డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి సోమవారం జీడిమెట్ల సర్కిల్ ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, ప్రభావిత కాలనీల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని ఆయన కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని వినతి

నిజాంపేట్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

273 నిజాంపేట్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పర్మార్ పింకేష్‌కుమార్ లలిత్‌కుమార్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కేపీ వివేకానంద గౌడ్, నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ సూచన మేరకు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని రోడ్డు పనులు, ఎస్ ఎల్ జి హాస్పిటల్ రోడ్ అభివృద్ధి, రాజీవ్ గాంధీ నగర్ కాలనీ డ్రైనేజీ సమస్యలు, ఎస్ ఎన్ డి పి నాలా పనులు, ఆచార్య కుంట, ఎల్లం బై కుంట అభివృద్ధి, అలాగే స్ట్రీట్ లైట్స్, శానిటేషన్ సమస్యలపై వివరంగా చర్చించారు. ఈ విషయాలపై జోనల్ కమిషనర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సానుకూలంగా స్పందిస్తూ, పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ వాకలపూడి రవికిరణ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి ప్రదీప్, యూత్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు పరిశుభ్రతను పాటించాలి : శాంతి శ్రీనివాస్ రెడ్డి

బస్తీలో పర్యటించిన మాజీ కార్పొరేటర్

అల్వాల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: పరిసరాలు పరిశుభ్రతను పాటించడంలో అధికార యంత్రాంగానికి ప్రజలు సహకరించాలని అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. సోమవారం డివిజన్ పరిధిలోని కొత్త చెరువు, రాజీవ్ వీకర్ సెక్షన్ ప్రాంతాలులో డిసి భోగేశ్వర్ వివిధ విభాగాలకు చెందిన అధికార యంత్రాంగంతో కలిసి ఆమె పర్యటించారు. ఇంటి వ్యర్థాలను కేవలం స్వచ్ఛ ఆటోలలోనే వేయాలని బస్తీ వాసులను కోరారు. వర్షం నీరు ఇళ్ళలోకి ప్రవేశించడం, దోమలు తదితర సమస్యలను స్థానికులు మాజీ కార్పొరేటర్‌కు తెలిపారు.

బిజెపి ప్రభుత్వంతోనే దేశం అభివృద్ధి : సౌందర్య

తుకారాంగేట్ చౌరస్తాలో బిజెపి జెండాను ఎగరవేస్తున్న గాజుల సౌందర్య, డివిజన్ బిజెపి నాయకులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అడ్డగుట్ట డివిజన్ బిజెపి నాయకురాలు గాజుల సౌందర్య తెలిపారు. బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం తుకారాంగేట్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బిజెపి జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి నాయకులు సాయన్న, క్రిష్ణ, రాజారామ్, వీరేశం, స్వామి, హంసరాజ్, శ్యామల, ప్రేమలత, కళ్యాణి, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

దుకాణదారులకు ఉపాధి కల్పిస్తాం : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:


జెబిఎస్ వద్ద చిరు వ్యాపారుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్ జెబిఎస్ సమీపంలో గత కొన్ని సంవత్సరాల నుంచి చిరు వ్యాపారులకు ఉపాధి కల్పించే విధంగా నూతన కమర్షియల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేసి గతంలో షాపులు ఏర్పాటు చేసుకున్న వారికే కెటాయిస్తామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ హామీ ఇచ్చారు. సోమవారం ఆయన సికింద్రాబాద్ జెబిఎస్ నాలా, పికెట్ గార్డెన్ పక్కన ఉన్న ఖాళీ స్థలాన్నీ ఆయన పర్యవేక్షించారు. గతంలో ఉన్న హోటళ్లు, పాన్‌షాప్‌లు, టీ కొట్టులను తొలగించి కంటోన్మెంట్ బోర్డు స్వాధీనం చేసుకుంది. దాంతో వారి జీవనోపాధి దెబ్బతినడంతో పాటు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. తమకు ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. దీంతో ఎమ్మెల్యే వారికి ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

ఆధ్యాత్మికతను వెదజల్లిన సృష్టిస్వరాలు గ్రంథం : ఆచార్య యాదగిరి

గ్రంథ రచయిత మసనచెన్నప్పను సత్కరిస్తున్న యాదగిరి, ఫణీంద్ర, దేవరాజు, నరసింహాచార్య, జీడిగుంట తదితర అతిథులు

నాంపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : ఆధ్యాత్మికరంగంలో రచనలు చేస్తున్న ఆచార్య మసన చెన్నప్ప రచించిన సృష్టిస్వరాలు గ్రంథం భక్తిమార్గంలో పయనింపజేస్తూ పాఠకుల ఆధ్యాత్మిక పరిమళాలను వెదజల్లిందని తెలుగు అకాడమీ మాజీ సంచాలకుడు, ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కె.యాదగిరి అన్నారు. ఈ గ్రంథం తాత్విక, ఆధ్యాత్మికతకు మ్యానిఫెస్టోనని అభిప్రాయపడ్డారు. యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, ప్రమీలా శక్తిపీఠం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో ఆర్షకవి ఆచార్య మసన చెన్నప్ప రచించిన సృష్టిస్వరాలు గ్రంథావిష్కరణ, కృతి సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. యువభారతి అధ్యక్షుడు ఆచార్య ఫణీంద్ర సభాధ్యక్షతన తెలుగు వెలుగు సమాఖ్య కార్యక్రమాల 19వ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచార్య కె.యాదగిరి గ్రంథకర్త ఆచార్య మసన చెన్నప్ప, స్వీకర్త ఆచార్య దేవరాజు రాంభావు, గౌరవ అతిథులు కాకరాల పద్మాకర్, డా. బి.జయరాములు, సాధన నరసింహాచార్య, జీడిగుంట వెంకట్రావు తదితరులతో కలిసి సృష్టిస్వరాలు గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రముఖకవి ఆచార్య దేవరాజు రాంభావును ఘనంగా సత్కరించి తొలిప్రతిని అందించి కృతిసమర్పణ కావించారు. సభకు కెవిఎన్.ఆచార్య స్వాగతం పలికారు. అనంతరం రచయిత మసన చెన్నప్పను అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. చివరిగా సాధన నరసింహాచార్య సంస్కృత పండితులు-శ్లోకాలలో వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై ప్రధాన ప్రసంగం చేశారు.

హాస్యం ఆరోగ్యానికి దివ్య ఔషధం : జిహెచ్ఎంసి మాజీ కమిషనర్ డా.జనార్ధన్‌రెడ్డి

శంకరనారాయణకు అవధాన స్వర్ణోత్సవ సత్కారం చేస్తున్న జనార్దన్‌రెడ్డి, రమణారెడ్డి, నర్సిరెడ్డి తదితర అతిథులు

రవీంద్రభారతి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : హాస్యం మనిషి ఆరోగ్యానికి దివ్య ఔషధం, సంజీవని వంటిదని జిహెచ్ఎంసి పూర్వ కమిషనర్, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. బి.జనార్దన్‌రెడ్డి అన్నారు. శ్రీరస్తు సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో సేల్స్ టాక్స్ మాజీ కమిషనర్ వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి.జనార్ధన్‌రెడ్డి పన్నులశాఖ సలహాదారు, ప్రముఖకవి కె.వి.రమణారెడ్డి రచించిన మినీ కవితా శతకం హాస్యరమణీయం పుస్తకాన్ని విశిష్ట అతిథులు కళారత్న, హాస్యబ్రహ్మ శంకర నారాయణ, అడ్వకేట్ విసిహెచ్.నర్సిరెడ్డి, రాయారావు విశ్వేశ్వర్, రమణారెడ్డి, చెగు శరత్‌చంద్ర తదితరులతో కలిసి ఆవిష్కరించి హాస్యబ్రహ్మ శంకరనారాయణను ఘనంగా సత్కరించి తొలి ప్రతిని అందించి కవితా శతకాన్ని అంకితమిచ్చారు. రమణారెడ్డి రచించిన కవితలన్నీ హాస్యరసభరితం, ఆసక్తికరంగా ప్రతీఒక్కరూ తప్పక చదివి ఆనందించే విధంగా ఉన్నాయని రచయితను ప్రశంసించారు. అనంతరం కళారత్న శంకరనారాయణను ఘనంగా సన్మానించి అవధాన స్వర్ణోత్సవ సత్కారం కావించి రచయిత కె.వి.రమణారెడ్డిని ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. అనంతరం శంకర నారాయణ విచ్చేసిన అశేషప్రేక్షకలను పన్నుల హాస్యావధానంతో కడుపుబ్బ నవ్వించారు. చివరిగా చెగు శరత్‌చంద్రకుమార్ పుస్తక సమీక్ష చేశారు. సభకుముందు చాందిని కూచిపూడి నృత్యప్రదర్శన ఆహుతులకు కనువిందు చేసింది.

అభివృద్ధి నిర్మాణ పనులలో జాప్యం తగదు : జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమైన జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : అభివృద్ధి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. నర్కి పూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో సోమవారం ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమైయ్యారు. జోన్లో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణం, రోడ్ల మరమ్మతులు, నాలాలు, డ్రైనేజ్ పుడికతీత పనులు, పెండింగ్ ప్రాజెక్టుల పురోగతి తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి నిర్మాణ పనుల వేగం పెంచి నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు. సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇంజినీరింగ్ విభాగం ఇంచార్జి ఎస్ఈ ఇందిరా, ఈఈ షేక్ సనావుద్దీన్, డిఈలు, ఏఈలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో నాల్గు అర్జీలు...

జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో అక్రమ నిర్మాణాలపై మూడు, వీధి దీపాల సమస్యపై ఒకటి చొప్పున నాల్గు ఫిర్యాదులు అందాయి. జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ చార్మినార్ జోన్‌లోని సంతోష్‌నగర్, యాకుత్‌పురా, మలక్‌పేట్, చార్మినార్, ముసారంబాగ్ సర్కిళ్ల పరిధిలోని ప్రజలు స్థానిక సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ దేవజా, ఎఎంసి రాజారావు, వెటర్నరీ సీనియర్ అసిస్టెంట్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు లక్షల సబ్సిడీ రుణాలు వెంటనే మంజూరు చేయాలి : విక్రంగౌడ్

చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న విక్రంగౌడ్, ఇంద్రం, కిరణ్ తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

రాష్ట్రంలో బిసి వర్గాల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం వెంటనే 5 లక్షల సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌కు బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ కోరారు. ఈమేరకు సోమవారం చైర్మన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా విక్రంగౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 60 శాతం జనాభా బీసీలదే అని, రాష్ట్ర అభివృద్ధికి ప్రధానంగా కృషి చేస్తున్నది కూడా బీసీ వర్గాలేనని పేర్కొన్నారు. పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంలోనూ, రాష్ట్రంలో ప్రజలందరికీ ఉత్పత్తి కులాల ద్వారా సేవ చేసేది కేవలం బీసీ కులాలే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా, బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు సరైన విధంగా మంజూరు కాకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. రాష్ట్రంలో కులవృత్తులే ఆధారంగా బతికే కుటుంబాలకు ఉచిత మోటార్ సైకిళ్ళు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని కోరారు. రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలంటే ముందుగా బీసీ వర్గాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. అందుకోసం బీసీ కార్పొరేషన్ చైర్మన్ తక్షణ చర్యలు తీసుకుని 5 లక్షల సబ్సిడీ రుణాలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు ఇంద్రం, కిరణ్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

నాదర్‌గుల్ భూములపై రాజకీయ రంగు సరికాదు : మాధవరావు

ఆధారాలు మీడియాకు చూపిస్తున్న అడ్వకేట్ మాధవరావు తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

నాదర్‌గుల్ భూముల పై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అర్థరహితమని, ఈ అంశాన్ని రాజకీయంగా మలచడం తగదని ప్రముఖ న్యాయవాది మాధవరావు అన్నారు. సోమవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్గుల్ గ్రామంలోని 373.22 ఎకరాల భూమి రాజా శివరాజ్ బహదూర్ వారసులకు చెందిన ప్రయివేట్ పట్టా భూమి అని తెలిపారు. రాష్ట్ర హైకోర్టు 2011లోనే పిటీషనర్లను యజమానులుగా గుర్తించగా 2015లో సుప్రింకోర్టు అదే తీర్పును సమర్థించిందని తెలిపారు. ప్రభుత్వం ఏపీఐఐసీ దాఖలు చేసిన అప్పీలును, 2016లో దాఖలైన రివ్యూ పిటీషన్లను సైతం కొట్టివేసిందని తెలిపారు. పొంగులేటి హర్షరెడ్డి 2021 నుండి 2023 వరకు మాత్రమే సంబందిత కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నారని ప్రస్తుతం ఆయనకు కంపెనీతో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలు చేస్తున్న ఆరోపణలు పొంగులేటి కుటుంబానికి చెడుపేరు తెచ్చేలా ఉన్నాయని కోర్టు విచారణలో ఉన్న అంశాలను తప్పుడగా ప్రచారం చేయడం సరికాదని అన్నారు.

బీహార్ సమాజ్ సేవా సంఘ్ హైదరాబాద్ నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

బీహార్ సమాజ్ సేవా సంఘ్ హైదరాబాద్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. సొసైటీ అధ్యక్షుడిగా మనీష్ తివారీ, ఉపాధ్యక్షురాలిగా నవరత్న పాశ్వాన్, సంయుక్త కార్యదర్శిగా అభయ్ వర్మ, రాకేష్ సింగ్, కోశాధికా రిగా దీపక్ తివారీ ఎన్నికయ్యారు. నవల్ కిషోర్ తివారీ, సందీప్ ఓఝా, నిర్జ్ సింగ్, అరవింద్ సింగ్‌చున్ను పాండే కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక య్యారు. శశి సిన్హా, జితేంద్ర యాదవ్, రాధేశ్యామ్, మాధవ్ సింగ్‌లు సమస్య పరిష్కార కమిటీకి ఏకగ్రీవంగా నామినేట్ అయ్యారు. వికాస్ సింగ్, అరవింద్ కుమార్, రఘువీర్ సింగ్‌లు సలహా కమిటీకి ఏకగ్రీవంగా నామినేట్ అయ్యారు. జాతీయ చైర్మన్ రాజు ఓఝా మరియు నవల్ కిషోర్ తివారీ కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ శాలువాలతో సత్కరించి తెలిపారు. ఈసమావేశానికి నవల్ కిషోర్ తివారీ, సందీప్ ఓఝా, నీరజ్ సిం గ్, అరవింద్ సింగ్, చున్ను పాండే, దీపక్ తివారీ, రాకేష్ సింగ్, అభయ్ వర్మ, నవరత్న పాశ్వాన్, మనీష్ తివారీ, విశాల్ తివారీ, శశి సిన్హా, రాధేశ్యామ్ ప్రతతి, మాధవ్ సింగ్, అరవింద్ కుమార్ హాజరయ్యారు.

సన్న బియ్యం పంపిణీలో తెలంగాణ ఆదర్శం



చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సన్నబియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నల్లబజారు కు తరలించవద్దని చార్మి నార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జి కె.వెంకటేష్ కోరారు. తెల్ల రేషన్‌కార్డు లబ్ధిదారులకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం ఇవ్వాలన్న ఆలోచన మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఆ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. సోమవారం పాతబస్తీలోని లాల్‌దర్వాజా, సుధా టాకీస్ తదితర ప్రాంతా ల్లోని పలు రేషన్ షాపులను వెంకటేష్ సందర్శించి అక్కడ పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి సన్న బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. పంపిణీలో ఎదురైతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. రేషన్ సరఫరాలో స్వల్పంగా జాప్యం జరుగుతున్నట్లు వారు వెల్లడించారు. మూడు నెలల రేషన్ ఒకేసారి ఇస్తున్నందున, బయోమెట్రిక్ మిషన్‌పై మూడు సార్లు వేలి ముద్రలు తీసుకోవడం వలన ఒక్కో లబ్ధిదారునికి పదిహేను నిమిషాలు వ్యవధి పడుతు న్నందని, అందు వల్ల ఆలస్యమైతుందని డీలర్ స్పష్టం చేశారు. రేషన్ లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని ఈ నెలాఖరు వరకూ సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని వెంకటేష్ పేర్కొన్నారు.

గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

-సంత్ సమ్మేళనంలో సాధుసంతులు, వీహెచ్‌పీ నేతల డిమాండ్

సంత్ సమ్మేళనంలో గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న సాధుసంతులు, విహెచ్‌పీ నేతలు

ముషీరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో 1977 గోహత్యా నిషేధ చట్టాన్ని కఠినంగా అమలుచేయాలని, అక్రమంగా నడుస్తున్న కబేళాలను తక్షణమే మూసివేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు సాధు సంతులు, వీహెచ్‌పీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని భాగ్యనగర్ గోశాలలో దేశీ గోవంశ రక్షణ సమర్ధన సమితి, గోరక్ష విభాగం మరియు విశ్వహిందూ పరిషత్, తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో సంత్ సమ్మేళనము నిర్వహించారు. ఈ సమ్మేళనంలో సాధు సంతులు సంగ్రామ్ మహరాజ్, సిద్దేశ్వరానందగిరి, శ్రీనివాసానందస్వామి, బసవలింగప్ప స్వామి, చాముండేశ్వర స్వామి, విశ్వహిందూ పరిషత్ జాతీయ సహకార్యదర్శి కేశవరాజు, భాగ్యనగర్ క్షేత్ర సంఘటనా మంత్రి సంత్యంజీ, గోరక్ష క్షేత్ర ప్రముఖ్ యాదగిరిరావు, ధర్మాచార్య రాష్ట్ర ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, గోరక్ష రాష్ట్ర కన్వీనర్ సుభాష్‌చందర్, రాష్ట్ర సహాయకార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొని ముందుగా గోపూజ నిర్వహించారు. అనంతరం గోరక్షణపై పలు అంశాలను వారు చర్చించి, ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గో ఆధారిత సేంద్రియ వ్యవసాయాన్ని ప్రభుత్వాలు ప్రోత్సహించాలని, ఆ రైతులకు సబ్సిడీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పంచగవ్య ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించి, మార్కెటింగ్ కల్పించాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, దావఖానాలలో గోమూత్రంతో తయారుచేసిన ఫినాయిల్‌ను ఉపయోగించాలని సూచించారు. ఈ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ ఆశ్రమాల నుంచి, క్షేత్రాల నుంచి వచ్చిన సాధుసంతులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి

ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న ముషీరాబాద్ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి

ముషీరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి సూచించారు. ఏప్రిల్ 7వతేదీ ప్రపంచ ఆరగ్యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్య సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, ఆరోగ్య సమస్యలు రాకుండా, మనం ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవటం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవటం ముఖ్యమని అన్నారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించి, ప్రజలందరూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించే విధంగా ప్రోత్సహించటమే ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆరోగ్యం మనకు ఉన్న అతి పెద్ద సంపద అని, ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి మంచి అలవాట్లు అలవరుచుకొని, మంచి ఆహారం, ప్రతిరోజూ వ్యాయామం, తగినంత నిద్ర, పరిశుభ్రత పాటించటం, ఒత్తిడిని నియంత్రించుకోవటం వంటివి పాటించాలని సూచించారు.

కొంపల్లి సర్కిల్-56లో ప్రజావాణి

- డిప్యూటీ కమిషనర్‌కు వినతులు

: వినతులు స్వీకరిస్తున్న దృశ్యం

కొంపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

కొంపల్లి సర్కిల్-56 కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం ఒక వినతి పత్రం అందింది. రాజీవ్ గృహకల్ప ప్రవేశ మార్గంలో రోడ్డుపై అడ్డంగా ఉన్న కంటైనర్‌ను తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు. స్వీకరించిన వినతిని సంబంధిత శాఖ అధికారులకు పంపించి, త్వరితగతిన పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణీత కాలంలో పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

తెలంగాణ ప్రభుత్వం
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
సూపరింటెండింగ్ ఇంజనీర్, HL & WBM సర్కిల్, హైదరాబాద్

లేక్స్-SE/HL&WBMC- క్రింది పనికి టెండర్లు కోరబడుతున్నవి.

క్ర. సం.	టెండర్ ప్రకటన నంబర్ & తేదీ:	పనిపేరు	అంచనా కాంట్రాక్ట్ విలువ
1.	టెండర్ ప్రకటన నంబర్ 02/SE/HL&WBMC/2026-27, తేదీ: 04.04.2026.	Engg-లేక్స్ "రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి (మం) గోపన్‌పల్లి (గ్రా) చిన్న పెద్దచెరువు యొక్క మిగులు నాలాకు RCC బాక్స్ డ్రైన్ నిర్మాణం".	రూ. 63,45,460.00/-

* పై టెండర్ దాఖలుకు చివరి తేదీ మరియు సమయం మరియు ఇతర వివరాలకు దయచేసి www.tender.telangana.gov.in వీక్షించండి.

సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, HL&WBM సర్కిల్, హైదరాబాద్. 9381909379.

DIPR.NO.189-PP/CL/ADVT/1/2026-27 తేదీ: 06.04.2026

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
O.OP. NO. : 22 OF 2026.

BETWEEN:
1. MR. SRIDHAR VARMA RUDRARAJU, S/o. Rudraraju Krishnam Raju, Aged 62 years, Occ: Nil, Being of unsound mind and represented by his Next Friend And Wife MRS. RATNA SURYA KUMARI RUDRARAJU, W/o. Rudraraju Sridhar Varma, Aged 57 years, Occ: Household, Both are R/o. H.No. 8-3-224/VT/C-89/H-5, Madhura Nagar, Hyderabad, Yousufguda Road, Ameerpet, Sanjeev Reddy Nagar, Hyderabad-500038.
2. MRS. RATNA SURYA KUMARI RUDRARAJU, W/o. Rudraraju Sridhar Varma, Aged 57 years, Occ: Household, R/o. H.No. 8-3-224/VT/C-89/H-5, Madhura Nagar, Hyderabad, Yousufguda Road, Ameerpet, Sanjeev Reddy Nagar, Hyderabad-500038.
3. RUDRARAJU KRISHNA VARMA, S/o. Rudraraju Sridhar Varma, Aged 38 years, Occ: Business, R/o. HIG-10, A.P.H.B Colony, Bhimavaram, West Godavari, Andhra Pradesh-534201.
4. VATSAVAYA RAMYA, W/o. Vatsavaya Soma Vikram Varma, D/o. Rudraraju Sridhar Varma, Age: 39 years, Occ: Household, R/o. 3-16C-31, Santhi Nagar, Kakinada, East Godavari, Andhra Pradesh-533003.
...Petitioners

AND

To whomsoever it may concern
...Respondent

PUBLIC NOTICE

Please take notice that, the Petitioners have filed a Petition Under Section 14 Of The Rights Of Persons With Disabilities Act, 2016, for appointing the Petitioner No.2, Mrs. Ratna Surya Kumari Rudraraju as guardian for the person and property of the disabled person being Petitioner No.1 Mr. Sridhar Varma Rudraraju i.e., 62.5% share in the Petition Schedule Property and also to permit to execute and register any documents or Deeds on behalf of the disabled person against the Respondent and the same is posted to **08.06.2026** for appearance of the Respondent. The Respondent should be present either by themselves or through their counsel on the above said date, failing which the Respondent will be Set Ex-parte and appropriate orders may be passed by the Hon'ble Court.

BY ORDER OF THE COURT
ABHIJAY JHAWAR
DEEPESH BAHADUR
MOHD. ASIF
A. SAI KIRAN
OFFICE AT: # 509, Taramandal Complex, 5-9-13, Saifabad, Hyderabad-500 004.
PHONE NO : 9000497571.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRATE OF Ist CLASS, AT : MALKAJGIRI.
O.S. No. 226 of 2026

BETWEEN
1. Smt. Vangapalli Sathya Priya, W/o. late V. Muralidhar Rao, aged about 72 years, Occ: House wife, R/o. H.No. 12-638/3, Reddy Colony, Hanuman Nagar, Mancherial, Dist: Mancherial, Telangana State - 504 208.
2. Smt. Chennamaneni Sarala, W/o. Ch. Prabhakar Rao, aged about 70 years, Occ: House Wife, R/o. H.No. 3-1-752, Chaithanyapuri, Karimnagar Town, Karimnagar-505 001. T.G.
3. Smt. Munagala Hari Priya, W/o. M. Vishnu Vardhan Rao, aged about 68 years, Occ: House wife, R/o. H.No. 1A, K.J.R. Complex, Daimond Point, Secunderabad-500009. Telangana State.
...Plaintiffs

AND

1. The Tahsildar / MRO, Alwal Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned. ...Defendants

PUBLIC NOTICE

The general public are hereby informed that Plaintiffs has filed a Suit for declaration to declare that they are the legal heirs of late Juvvadi Padmaja Bai, W/o. late Juvvadi Sudhakar Rao, is mother of Plaintiff No. 1 to 3 before the Hon'ble Principal Junior Civil Judge-Cum-Judicial Magistrate of Ist Class Court, at Malkajgiri, in OS No. 226 of 2026 and the same is posted to **13-04-2026 at 10.30 AM** for appearance personally or through an Advocate for Objections if any. There after the objections if any cannot be entertained in what so ever manner in this case otherwise, the Hon'ble Court will be decided the above case on merits according to procedure and law.

\\BY ORDER OF THE COURT//
Sd/- CH. SHYAM SUNDER RAO
V. HANUMAIAH
Advocates
O/o FLATNO. 1, BLOCK NO:3, RAMA RAJA NAGAR COLONY, M.M - Dist
M - 9959190016, 8328037027

IN THE COURT OF THE HON'BLE II ADD. JUNIOR CIVIL JUDGE, CUM IX ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT : MEDCHAL
O.S.No. 726 OF 2025

Between:
KARMANCHI NAGARAJU, ...PLAINTIFF
And
Rabindra Nath Tripathy And 3 Others, ...DEFENDANTS

To,
All Concerned

NOTICE

The Petitioners herein had filed the above O.S.No. 726 of 2025 for Declaration of Legal Heirs belongs to deceased Late Siprarani Tripathy. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above Suit and the matter is posted to **23.06.2026 at 10.30 A.M.** Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- M. KRISHNA CHAITANYA
Advocate
Plot No.23, Flat No.301, Vishnu Nest Apartments, Image Garden Lane, Madhapur, Hyderabad-500081. PH: +91-80199 07907.

IN THE COURT OF THE HON'BLE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-VTH ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT MEDCHAL MALKAJGIRI DISTRICT AT MEDIPALLY
O.S.No.114 of 2026

Between:
Kandlapally Madhuri & others ...Plaintiffs
And
The Tahsildar/M.R.O. Ghatkesar Mandal, Medchal Malkajgiri District. And another. ...Defendants

To
All Concerned.

To Take notice that the above-named plaintiffs have instituted the above suit against you for Declaration to declare the Plaintiffs as legal heirs of Late Kandlapally Vinod Kumar who died intestate on 16-12-2024 leaving behind the plaintiffs as his surviving legal heirs in respect of property i.e All that the Semi finished House on Plot No.126, Southern Part in Sy.nos.710 and 711, admeasuring 100 Sq.yards or 83.6 Sq.meters, and having G+1 Plinth area 1024.92 Sft (Ground Floor 512.46 Sft first Floor 512.46 Sft), situated at Korremula Village, Chowdariguda Grampanchayat, Ghatkesar Mandal, Medchal Malkajgiri District T.S. and bounded by NORTH : Plot No.126, Northern Part, SOUTH : 20' Wide Road, EAST BY : 25' Wide Road, WEST: Plot No.125. Whom so ever having any objections or interest over the above said suit therefore you are hereby summoned and directed to appear before this Hon'ble court in person or through counsel on 22-04-2026, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By order of the Court//
K.PAVAN KUMAR
ADVOCATES
Off: Flat No.104, 1st floor, Brundavan, Prashanth Nagar, Beside Bharath Petrol Pump Lane, Moosarambagh, Hyderabad-50036
Cell.No.9492925583

IN THE COURT OF THE HON'BLEPRL. JUNIOR CIVIL JUDGE, At: Medchal
O.S. No.: 708 of 2025

Between:
Mohammed Zubair ...Plaintiff
And
Moinuddin Ali & Others ...Defendants

To
1. Moinuddin Ali S/o. Late Burbuddin Ali, Aged about 70 years Occ :Retd Rtc Emploee, R/o: H.No-17-5-19/20, Kali Masjid, Yaquthpura, Hyderabad- 500023.
2. Sattar Khan S/o. Late Ubedulla Bin Esa, Aged 49 years Occ : Business, R/o. H.No. 17-4-296, Mata Kidki, Yaquthpura, Hyderabad-500023.

Please take notice that the Plaintiff filed the above Civil suit "Claim for Recovery of Amount" under Order VII Rule 1. Against the Defendantsand the matter is posted to 22-04-2026 at 10.30 AM for your appearance. If you fail to present in person or by an advocate, on the said date and time the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
SYED REYAZ
Advocates and Associates
6-33/1, Dhee Nagar, Chintal, HMT Road, Hyderabad
Mobile: 9966379216

దేశ ప్రజల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి

-కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాడిగల లక్ష్మారెడ్డి

అస్మాన్ ఘడ్ డివిజన్ గడ్డిఅన్నారంలో బిజెపి జెండాను ఎగురవేస్తున్న బిజెపి భాగ్యనగర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మడిగల లక్ష్మారెడ్డి తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తుందని బిజెపి భాగ్యనగర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మడిగల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆస్మాన్ ఘడ్ డివిజన్ గడ్డిఅన్నారం లో బిజెపి జెండాను నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ సారథ్యంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. గ్రేటర్ లో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. రానున్న గ్రేటర్ ఎన్నికలలో బిజెపి జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతోందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారికి అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శం : పాస్టర్ సామ్యూల్ బాబు

బేతనీయ బాప్టిస్టు చర్చ్ లో ఈస్టర్ వేడుకలను నిర్వహిస్తున్న సీనియర్ పాస్టర్ రెవరెండ్ సామ్యూల్ బాబు తదితరులు

మలక్ పేట ,ఏప్రిల్ 6, ప్రభాతవార్త:
ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పాస్టర్, రెవరెండ్ సామ్యూల్ బాబు పేర్కొన్నారు. మూసారాంబాగ్ కృష్ణ తులసి నగర్ లోని బేతనియ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ సామ్యూల్ బాబు ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు మరణాన్ని జయించి పునరుత్థనమైయ్యారని తద్వారా మానవాళికి నిత్య జీవితాన్ని ప్రసాదించారాని పేర్కొన్నారు. ప్రేమ, కరుణ ద్వారా మానవాళి జీవితంలో ఆనందాన్ని, సంతోషాన్ని ఏసుక్రీస్తు నింపారని తెలిపారు. ఏసుక్రీస్తు మరణించి తిరిగి పునరుత్థానమైన రోజు ప్రపంచానికి ఎంతో మంచి రోజు అని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రత్యేక ప్రార్థనలను, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సత్యానందం, సుకుమార్, రాజు, దేవిడ్, నవీన్, రాజన్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపితోనే అభివృద్ధి సాధ్యం : మాజీ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

ముసారాంబాగ్ లో బిజెపి జెండాను ఎగురవేసిన మాజీ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, చిత్రంలో నాయకులు బొక్క మధుసూదన్ రెడ్డి, అనుమల భరత్ కుమార్, దినేష్ తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:
బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని ముసారాంబాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మూసారంభాగ్ టీ జంక్షన్ లో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ 46 వ ఆవిర్భావ దినోత్సవమని వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి పార్టీ అవతరించిందని తెలిపారు. నవ భారత నిర్మాణ కలను సాకారం చేస్తూ, దీన్ దయాళ్ గారి అంత్యోదయ సిద్ధాంతాలను బిజెపి పార్టీ సాకారం చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సందడి సురేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, కొప్పుల దినేష్, యాదగిరి సురేందర్, రాము యాదవ్, జక్కా మోహన్ రెడ్డి, భరత్, విశాల్, రంజిత్, శివ, చందు, శ్రీనివాస్, హరి, తులసి పాల్గొన్నారు.

బియన్‌రెడ్డి నగర్ ఆటో స్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న విజయ్ నేత.

వనస్థలిపురం. ఏప్రిల్. 6. ప్రభాతవార్త.
బి ఎన్ రెడ్డి డివిజన్లోని బి.ఎన్.రెడ్డి నగర్ ఆటో స్టాండ్ లో గద్దె విజయ్ నేత మల్కాజిగిరి ఆడ హక కమిటీ మెంబర్ ,బి.యన్.రెడ్డి టిడిపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో రెండవ చలివేంద్రాన్ని కీర్తిశేషులు జీవి చలపతిరావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గద్దె విజయనేత సామాజికవేత్త గత 20 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నాడో అందులో భాగంగా సోమవారం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఈ చలివేంద్రాన్ని జీవి శ్రీదేవి గారి చేతుల మీదుగా మజ్జిగతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వెంకటేశ్వరరావు , అశోక్, వెంకట్, చల్ల రవి చౌదరి, కిషోర్, మనోజ్ చౌదరి, జైసింహ గౌడ్, నాగరాజు, బి.యన్.రెడ్డి ఆటో యూనియన్ రాంబాబు ,తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలన

మల్కాజిగిరి ఏప్రిల్. 6. ప్రభాతవార్త.
ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్ళ బస్తీ లో సుమారు 5 లక్షల రూపాయల తో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్, పోచలు, కృష్ణ, విఘ్నేష్, అంజి, ప్రవీణ్, వెంకటేష్, రాజేష్, కాంగ్రెస్ పార్టీ నేతలు బాబు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బిజెపి జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం

ఎంపి ఈటెలను సన్మానిస్తున్న వనిపల్లి.

వనస్థలిపురం. ఏప్రిల్. 6. ప్రభాతవార్త.
వనస్థలిపురంలో బిజెపి నూతన జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ ప్రముఖ నాయకులు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ గారు మాట్లాడుతూ, పార్టీ విస్తరణకు కార్యాలయాలు కేంద్రబిందువులుగా నిలుస్తాయని, కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ బలోపేతానికి ఈ నూతన కార్యాలయం ఒక బలమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. కార్యకర్తల సమిష్టి కృషితో ప్రతి డివిజన్‌లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు చేరువవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రూరల్ ఇన్చార్జ్ సామ రంగారెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, శ్రీదేవి రెడ్డి, రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానిత కమిటీ సభ్యులు చెన్నకేశవ రెడ్డి, చేనేత సెల్ రాష్ట్ర కన్వీనర్ బొమ్మ రఘురాం నేత, జిల్లా ప్రధాన కార్యదర్శులు బోల్గాం యశ్పాల్ గౌడ్, బండారి భాస్కర్ , జిల్లా ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, చెన్నమనేని స్రవంతి, ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, రుద్రారం శంకర్, మూల అనిల్ గౌడ్, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి , కార్యదర్శులు నరేష్ యాదవ్, నూతి శ్రీనివాసరావు, శ్రీ మాణిక్ రావు, జిల్లా కార్యాలయ కార్యదర్శి ఎడ్ల అమ్రేష్ ముదిరాజ్, జిల్లా కోశాధికారి శ్రీ కృష్ణంరాజు, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ అమూల్య రెడ్డి, జిల్లా ఐటీ ఇన్చార్జ్ పవన్ కుమార్ గరికపాటి, మాజీ కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, రంగ నరసింహ గుప్తా, చింతల అరుణా సురేందర్, తదితరులు, రంగారెడ్డి జిల్లా డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర మరియు జిల్లా పదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

మామిడి సీజన్ సందర్భంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటాం : చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

అబ్దుల్లాపూర్మెట్, ఏప్రిల్, 6, ప్రభాతవార్త :
మామిడి సీజన్ దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం బాటసింగారం మార్కెట్లో పాలకవర్గ తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది ఒక లక్ష నలభై వేల మెట్రిక్ టన్నుల దిగుబడి జరిగిందని. ఈ ఏడాది ఎక్కువ మొత్తంలో రావొచ్చని అంచనావేస్తున్నామన్నారు. మామిడి సీజన్ సందర్భంగా రైతులకు వ్యాపారులకు వినియోగదారులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులకు ఇప్పుడు మంచి ధర వస్తుందని అన్నారు. అధిక కమీషన్ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేసిన వారికి రావాల్సిన బకాయిలు ఇవ్వకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా పండ్లను పండడానికి ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతించిన ఇతనాల్ నే ఉపయోగించాలని దానిని ఎక్కువ మొత్తంలో ఉపయోగించిన క్రిమినల్ కేసులు నమోదు చేపిస్తామని తెలిపారు. ప్రతి వారం మా పాలకవర్గం తిరిగి పరిశీలిస్తామని చెప్పారు. ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దిబీ, బాస్కర చారి, సభ్యులు బండి మధుసూదన్ రావు, మచ్చెందర్ రెడ్డి, గణేశ్ నాయక్, నరసింహ, రఘుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీంతో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి లి, శ్రీనివాస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో తిరుపతిలో సత్రం నిర్మాణం : అమరవాది లక్ష్మినారాయణ

అమరవాది లక్ష్మినారాయణను సన్మానిస్తున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు

సైదాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: ఆర్యవైశ్య మహాసభకు గత ప్రభుత్వం తిరుపతిలో కేటాయించిన స్థలంలో సత్రం నిర్మాణం చేపట్టనున్నట్లు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మినారాయణ అన్నారు. ఆర్యవైశ్య మహాసభకు ఇటీవల నిర్వహించినఎన్నికల్లో అమరవాది లక్ష్మినారాయణ మరోసారి ఘన విజయం సాధించిన నేపథ్యంలో హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్‌లోని శ్రీలక్ష్మి కన్వెనషన్‌లో సన్మాన సభను సన్మానించారు. ఈ సందర్భంగా అమరవాది లక్ష్మినారాయణ మాట్లాడుతూ మహాసభ ఎన్నికల్లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించిందన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం చేయడానికి కృషి చేస్తానని, లేని పక్షంలో సామరస్యంగా ఎన్నికలు నిర్వహించే విధంగా కృషి చేస్తానని అన్నారు. పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తానని అన్నారు. ఉప్పల్ భగాయత్‌లో భూమి అభివృద్ధి కోసం కమిటీ వేయనున్నట్లు తెలిపారు. చింతల్‌బస్తీలోని ఆర్యవైశ్య భవనాన్ని ఏపి నాయకులతో మాట్లాడి కొనుగోలు చేసేందుకు, తిరుపతిలో సత్రం నిర్మాణానికి వేర్వేరుగా కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ నాయకులు పసునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో ఎన్ని కుట్రలు చేసిన చివరకు న్యాయమే గెలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొద్దుటూరు రవీందర్, ప్రధాన కార్యదర్శి రాముని రామనాథం, కోశాధికారి నరేష్ గోయల్, రాష్ట్ర నాయకులు ఊరె లక్ష్మణ్, చింతల రవికుమార్, బిల్లకంటి కిరణ్ కుమార్, సూరిశెట్టి శ్రీనివాస్, అర్థం లక్ష్మయ్య, జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షుడు బచ్చు మహేష్ గుప్తా, జిల్లా మీడియా కన్వీనర్ బికుమాండ్ల శ్రీనివాసులు, సరూర్‌నగర్ మండల అధ్యక్షురాలు పద్మ రాము తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామంతాపూర్‌లో బిజెపి జెండా ఆవిష్కరిస్తున్న మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గుప్తా తదితరులు

రామంతాపూర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్‌లో బిజెపి డివిజన్ అధ్యక్షుడు మార్నెని పణీందర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. చిలుకానగర్‌లో బిజెపి డివిజన్ అధ్యక్షుడు దత్త సాయి, గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. రామంతాపూర్ డివిజన్‌లో బిజెపి డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, బిజెపి సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్, ముత్తినేని జగదీష్, రేవు నర్సింహా కురుమ, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్, గుండె బిక్షపతి, వెంపటి శ్రీనివాస్, సంకూరి కుమార స్వామి, దర్శనాల సుధాకర్, నారాయణ దాస్, చంద్రమౌళి, వేముల తిరుపతయ్య, పలుగుల అంజయ్య, తమ్మలి రవి, శైలేందర్, సురేష్ శర్మ, ఉమాదేవి, గోసుల మధు, వెంపటి రామ్ రాజ్, రామలింగయ్య, కొమురవెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. దేశ నిర్మాణంలో నిస్వార్థంగా సేవలందించి త్యాగాలు చేసిన వ్యవస్థాపక సభ్యులను గుర్తు చేసుకున్నారు. బిజెపి కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని దేశభక్తి, జాతీయత అనే భావజాలంతో పనిచేస్తున్న పార్టీ అన్నారు.

వెంకటరెడ్డినగర్‌లో.. రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చౌరస్తా వద్ద బిజెపి జెండా ఆవిష్కరించారు. డివిజన్ కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్, వి. సోమశేఖర్ గౌడ్, ప్రవీణ్ కుమార్, దారం వెంకటేష్ గుప్త, ఆవుల సుధాకర్, రాగి వెంకట్ రెడ్డి, వేముల వెంకట్ రెడ్డి, పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఇల్లిటం నరసింహారెడ్డి, పడిగం నాగేష్, పారుపల్లి హనుమంతరావు, పిసరి శంకర్, పూజారి సోమయ్య గౌడ్, అక్కెనపల్లి వెంకటేశ్వర చారి, పెంటపల్లి వెంకన్న, పూల కృష్ణ, పెంటాజి, అంజయ్య పటేల్, అశోక్ రాజా, రాపోలు సాయి కుమార్, జగదీష్ చారి, సిహెచ్ రాములు, శ్రీనివాస్ పార్టీ సీనియర్ నాయకురాలు బాలమణి, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా రెడ్డి, గడ్డం భవాని, శివ కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, పబ్బాల రాము, వెంకట్ సాయి, కల్మకల్ల లింగం, జెట్ట సాయి, ధీరజ్, వెంకటేశ్వర్లు, గోవింద్ బాక్స్ హరిబాబు, సోదం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ అవినీతిలో బిఆర్ఎస్, బిజెపిలకు భాగస్వామ్యం ఉంది : కాంగ్రెస్

సమావేశంలో మాట్లాడిన యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మర్రి హన్మంత్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, బాల్‌నింగని జంగయ్య తదితరులు

సరూర్‌నగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: బడంగ్‌పేట్‌లో జరిగిన భారీ అవినీతి, అక్రమాల్లో బిఆర్ఎస్, బిజెపి మాజీ ప్రజాప్రతినిధులకు కూడా వాటా ఉన్నదని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. సోమవారం మల్లాపూర్‌లోని వైఎఆర్ కన్వెన్షన్‌లో మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిపిసిసి కార్యదర్శి, సీనియర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మర్రి హన్మంత్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, బాల్‌నింగని జంగయ్య, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు క్యారగారి శ్రీధర్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్‌పై బిఆర్ఎస్, బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. బడంగ్‌పేట్‌లో వంద కోట్లకు పైగా జరిగిన అవినీతిపై గగ్గోలు పెడుతున్న బిఆర్ఎస్, బిజెపి నేతలు విచారణ జరపాలని ప్రభుత్వానికి గానీ, జిహెచ్ఎంసి కమీషనర్‌కు గానీ వినతి పత్రాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. గడచిన 15, 20 సంవత్సరాలుగా వార్డు మెంబర్లుగా, సర్పంచ్‌లుగా, కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా పని చేసిన వారు అవినీతికి పాల్పడలేదా? అని వారు ప్రశ్నించారు. గత బడంగ్‌పేట్ కార్పొరేషన్ పాలకవర్గంలో బిజెపి వారు 10 మంది, బిఆర్ఎస్ వారు 13 మంది ఉన్నారనీ అయితే వారు ఏనాడైనా అవినీతిపై ప్రశ్నించారా? అని అన్నారు. ఏ ఒక్క రోజైనా అక్రమాలను ప్రశ్నించి కౌన్సిల్ సమావేశాలను బాయ్‌కాట్ చేశారా? అని వారు ప్రశ్నించారు. అవినీతికి పాల్పడిన వారే అవినీతి, అక్రమాలపై మాట్లాడుతున్నారని వారు విమర్శించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యే గానీ ఎంపిగానీ తమకు లేరనీ అయితే దమ్ముంటే బిఆర్ఎస్, బిజెపి నేతలు తమ ఎమ్మెల్యే, ఎంపిలతో కలిసి సిఎం, జిల్లా ఇంఛార్జి మంత్రి, జిహెచ్ఎంసి కమీషనర్‌కు బడంగ్‌పేట్‌లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని వినతి చేయాలని వారు సవాల్ చేశారు. అవినీతిలో బిఆర్ఎస్, బిజెపిలకు భాగస్వామ్యం ఉన్నందునే వారు దానిని కప్పిపుచ్చుకోవడానికే ప్రయత్నిస్తూ కేవలం ప్రచారం కోసమే కాంగ్రెస్‌పై బురద జల్లుతున్నారే తప్ప మరేమీ చేయడం లేదని వారన్నారు. బడంగ్‌పేట్‌లో జరిగిన అవినీతి, అక్రమాలను తాము ఖండిస్తున్నామనీ అయితే రెండు మూడు రోజుల్లో తాము తమ నేత మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కెఎల్ఆర్ ఆదేశాల మేరకు బడంగ్‌పేట్‌లో అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వ పెద్దలకు, జిల్లా మంత్రికి, వినతి పత్రాలు ఇస్తామని వారు వెల్లడించారు. కార్యక్రమంలో మీర్‌పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, మహిళా నాయకురాళ్లు అమృతానాయుడు, కాట్నే పద్మ, అరుణ్ జ్యోతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంగారు అశోక్, అంకంగారి వెంకటేశ్‌గౌడ్, కుమార్ పాల్గొన్నారు.

పేదలకు అండగా బిజెపి : మల్లెల నర్సింగ్‌రావు

బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న మల్లెల నర్సింగ్‌రావు

నాచారం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : నాచారం డివిజన్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నాచారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా బిజెపి నిలబడుతుందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి లక్ష్యాలపై ఆయన వివరించారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మిఠాయిలు పంపిణీ చేసి కార్యకర్తలు ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు కొమ్ము గళ్ళ నవీన్, మాజీ అధ్యక్షులు ప్రకాష్, కాటేపల్లి రవీందర్ రెడ్డి, రవినాయక్, అనిత తదితరులు పాల్గొన్నారు.

జీపిఎంఆర్ సేవా సంస్థ చేస్తున్న సేవలు గొప్పవి

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్పారెడ్డి, రాగిరి మోహన్ రెడ్డి

నాచారం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నాచారం హెచ్ఎంటి నగర్ ప్రధాన రహదారి బస్సు కూడలి వద్ద పీజేఎంఆర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని భాజపా మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్పారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పీజేఎంఆర్ సేవా సంస్థ ఛైర్మన్ రాగిరి మోహన్ రెడ్డి, అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పవన్ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు అందించడం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు కే నవీన్ కుమార్, మాజీ అధ్యక్షులు మల్కా ప్రకాష్, జిల్లా నాయకులు మల్లెల నర్సింగ్ రావు, బెక్కరి రవీందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ పంపాలా అనిత పద్మారెడ్డి, అభిషేక్ గౌడ్, విరూపాక్ష నవీన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, పాదం వెంకటేష్, రమేష్ గౌడ్, కె శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళా నాయకులు వరలక్ష్మి,, డింపుల్, కల్పన, జ్యోతి రెడ్డి సహా పలువురు బీజేపీ నాయకులు, అఖిల పార్టీ నాయకులు, సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్ గౌడ్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

దేశ శ్రేయస్సే బిజెపి లక్ష్యం : అరుణ రవీందర్‌రెడ్డి

బిజెపి జండాను ఆవిష్కరిస్తున్న కొత్తకాపు రవీందర్‌రెడ్డి

సైదాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి తమ నివాసంపై బిజెపి జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు, విలువలకు కట్టుబడి దేశ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ సెల్ బిజెపి రాష్ట్ర కన్వీనర్ సుభాష్ చందర్జీ తదితరులు పాల్గొన్నారు.

కురుమనగర్‌లో రూ.2.50కోట్లతో అభివృద్ధి పనులు

సమస్యలు పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ పరిధిలోని ఉప్పల్ హిల్స్, కురుమనగర్‌లలో రూ.2 కోట్ల 50 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని మాజీ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డితో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉప్పల్ హిల్స్ కాలనీ, సమాధాన్ సొసైటీ, కురుమనగర్‌లో రూ.1 కోటి 72 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు, రూ.72 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. ఉప్పల్ హిల్స్, కురుమనగర్ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయని, త్వరలోనే సీసీ రోడ్ల పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ నేతలు దుర్గం నవీన్, అబ్బయ్య, సుధాకర్ యాదవ్, గోవింద్ కుమారస్వామి, శ్రీనివాస్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, మహేందర్, సుధాకర్ యాదవ్, గోవింద్ కుమార్, రాజు చారి, శ్రీనివాస్ గౌడ్, గోవిందు . ఎం సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ చారి, అక్కు రవి, టి శ్రీనివాస్ రెడ్డి, పి మహేందర్, కె.బీరయ్య. అమృత రాజ్ కుమార్, అమృత రమేష్, కే రమేష్ యాదవ్, కే మధు, గోవింద్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు

హయత్ నగర్ డివిజన్‌లో బిజెపి ఆవిర్భావ దినోత్సవం



హయత్ నగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : హయత్ నగర్ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ డివిజన్ కమిటీ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్ తో కలిసి వివిధ ప్రాంతాల్లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, పారంద మహేష్, గోవిందా చారి, గీత, పార్వతి పాల్గొన్నారు.

మెరుగైన పారిశుధ్య నిర్వహణకు చర్యలు : జోనల్ కమిషనర్

జోనల్ పరిధిలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ రాధిక గుప్తా తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : పారిశుధ్య నిర్వహణ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై చెత్తాచెదారం వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా పేర్కొన్నారు. సోమవారం ఉప్పల్, నాచారం తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనితీరును అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు పిన్ పాయింట్ షెడ్యూల్, రాంకీ వాహనాల మోహరింపు, ఎస్ఎఫ్ఏల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. జోనల్ పరిధిలో పారిశుధ్య పనులు సమర్థవంతంగా, సమయపాలనతో మరియు క్రమబద్ధంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు ఫీల్డ్ స్థాయిలో మరింత పర్యవేక్షణ అవసరమని సూచించారు. అదే విధంగా ఉప్పల్ జోన్‌లో సోమవారం జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో ఆరు వినతిపత్రాల స్వీకరించినట్లు తెలిపారు. టౌన్ ప్లానింగ్ 4, ఇంజనీరింగ్ 2, మొత్తం ఆరు దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ నిర్దిష్ట గడువులో చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు బిజెపి : సుమన్

జెండా ఆవిష్కరణలో పాల్గొన్న శ్రీకాంత్, సుమన్‌గౌడ్

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: క్రమశిక్షణకు మారుపేరు బిజెపి అని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోనే భారత్‌కు రక్షా అని రంగారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకుడు బత్తుల సుమన్‌గౌడ్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బత్తుల సుమన్‌గౌడ్ ఆధ్వర్యంలో చైతన్యపురిలో జరిగిన కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు జోర్రిగల శ్రీకాంత్ హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా క్రమశిక్షణతో బిజెపి అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పర్ల శివ, తిరుమల్, కమల్, సత్యం, వెంకటేష్, అర్జున్‌సింగ్, భార్గవ్, ధనుష్, శర్మ, అనిల్, సూరజ్, సందీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్లలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మీర్‌పేట్‌లో బిజెపి పతాకాన్ని ఎగురవేస్తున్న వసునూరి బిక్షపతిచారి

సరూర్‌నగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్‌లోని డివిజన్లలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మీర్‌పేట్ క్లస్టర్-1 బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతిచారి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద, వివిధ బూత్‌లలో బిజెపి పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు రాత్లావత్ నీలా రవినాయక్, విజయలక్ష్మి రాజు, పార్టీ ప్రధాన కార్యదర్శులు ద్యాసాని తిరుపతిరెడ్డి, ఇంద్రావత్ రవినాయక్, నాయకులు చెవ్వ శ్రవణ్, జిల్లెల ప్రభాకర్‌రెడ్డి, విక్కీ సాగర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మీర్‌పేట్ క్లస్టర్-2 అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మేకల రవీందర్‌రెడ్డి, కోదూరు సోమేశ్వర్, మద్ది రాజశేఖర్‌రెడ్డి, కొండ్రు గౌరీ శంకర్, సూల ప్రభాకర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు సిద్దాల శ్రీనివాస్, కసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు తుమ్మల రమేష్ ముదిరాజ్, సిద్దాల శ్రీనివాస్, వంటేరు నర్సింహారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు. జిల్లెలగూడ డివిజన్‌లో రాష్ట్ర బిజెపి కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలను శంకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించి దీన్‌దయాళ్ విగ్రహానికి పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర గోవర్ధన్‌రెడ్డి, పెండ్యాల నర్సింహులతో పాటు పలువురు పాల్గొన్నారు.

బలం బలహీనతలను సవాలుగా తీసుకోవాలి : ప్రొఫెసర్ కుమార్

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కుమార్ మొలుగారం, ఎం.శ్రీనివాసరావు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:
పెరుగుతున్న పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకొని నేటి విద్యార్థులు తమ బలం బలహీనతలను అవకాశాలను సవాలుగా తీసుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం సూచించారు. నాగోల్ కల్యాణలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో అవంతి డిగ్రీ, పీజీ కళాశాల వార్షికోత్సవం వేడుకలు సోమవారం తరంగ్ 2కె26 పేరిట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని నేటి విద్యార్థులు సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా వినూత్న ఆలోచనలు చేసి తల్లిదండ్రులకు, గురువులకు గౌరవం తీసుకురావాలన్నారు. అవంతి గ్రూప్ చైర్మన్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలలో ఇస్తున్న ప్రత్యేక శిక్షణ కారణంగా 80 శాతానికిపైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ మానవ మెదడుకు భావోద్వేగాలు ఉంటాయని అది ఎప్పటికీ ఏఐ కంటే గొప్పదే అని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు శిక్షణ పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపజేశాయి. క్రీడాపోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీవీ సీఈఓ వై.రాజశేఖర్, కళాశాల సెక్రెటరీ డాక్టర్ ఎం.ప్రియాంక, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రాకేష్, అలీముద్దీన్, విజయ్‌కుమార్, రోషన్, విద్యార్థులు పాల్గొన్నారు.